3 లో..

అందనంత స్థాయికి అపరంజీ

NEELAGIRI VARTHA TELUGU DAILY

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

3 లో..

27 నుంచి మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, గురువారం 26-09-2024 సంపుటి : 15 సంచిక : 92, పేజీలు 12 వెల : 4/-

35 వేల పోస్టులకు త్వరలో నోటిఫికేషన్

- ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కీ బేసిక్ నాలెడ్జి ఉంటలేదు
- గంజాయి, డ్రగ్స్ పెడ్లర్‌గా మారుతున్న విద్యార్థులు
- ఉపాధి అవకాశాలతోనే సన్మార్గంలోకి యువత
- సరైన ప్రమాణాలు పాటించని కళాశాలపై చర్యలు
- స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

పేజీ 2లో

త్వరలోనే మరో 35 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ బిఎఫ్ఎస్ఐ స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే నిరుద్యోగ సమస్యను గుర్తించామని, అన్ని శాఖల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నిరుద్యోగ తీవ్రతను గుర్తించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వెబ్ సైట్లో 30 లక్షల మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నారని, కానీ రాష్ట్రంలో 50 నుండి 60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వెల్లడించారు. ఉద్యోగాల భర్తీని బాధ్యతగా తీసుకుని ఆచరణలో పెడుతున్నామని పేర్కొన్నారు.

దేశంలోనే అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్

- రాజ కుటుంబంలా దేశాన్ని దోచేశారు
- కాంగ్రెస్ పెద్దలపై మోడీ విసుర్లు
- హర్యానాలో అల్లుడు అరాచకాలు
- అవినీతి, బంధుప్రీతికి కాంగ్రెస్ బ్రాండ్ అంబాసిడర్
- రిజర్వేషన్ ల వ్యతిరేకత, ద్వేషం కాంగ్రెస్ డిఎన్ఎ
- హర్యాన ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పై మోడీ ఆగ్రహం

పేజీ 2లో

ఉద్యమ స్ఫూర్తితో కలసికట్టుగా పని చేశాం

- వరద బాధితులను అన్ని విధాల ఆదుకున్నాం
- అందరి సమీష్టి కృషితోనే ఇది సాధ్యమైంది
- ఏకంగా రూ 400 కోట్లు దాతలు విరాళాలిచ్చారు
- ఇప్పటి వరకు బాధితులకు రూ.602 కోట్లు సాయం చేశాం
- వరదల వల్ల రూ.6వేల కోట్ల నష్టం.. 47 మంది మృతి
- బాధిత ఒక్కొ కుటుంబానికి రూ 25 వేల సాయం
- నష్టపరిహారం సొమ్మును ఖాతాలలో జమ చేసిన చంద్రబాబు

పేజీ 2లో

వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ కలెక్టరేట్ లో నేడు జరిగిన వరద బాదితులకు నగదు సాయం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం తన చేతుల మీదగా పలువురికి నష్టపరిహారం అందజేశారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ నుంచి నేరుగా నష్టపరిహారం సొమ్మును చంద్రబాబు బాధితుల ఖాతాల్లో జమచేశారు.

విచారణకు వర్చువల్‌గా హాజరైన కవిత

హైదరాబాద్ - నీలగిరి వార్త ప్రతినిధి

ఢిల్లీ కోర్టులో లిక్కర్ స్కామ్ కేసు విచారణ నేపథ్యంలో రౌస్ అవెన్యూ కోర్టులో లిక్కర్ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ పై నేడు విచారణ కొనసాగింది. ఈ విచారణకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాతో పాటు ఇతర నిందితులు హాజరయ్యారు. కోర్టు విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కల్వకుంట్ల కవిత హాజరు అయ్యారు. గత విచారణ సందర్భంగా సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో ప్రతివాదు లకు అందించిన కాపీలు క్లారిటీగా లేని పేపర్లను మళ్ళీ ఇవ్వాలని ట్రయల్ కోర్టు జడ్జి ఆదేశించారు. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 4 కు వాయిదా వేశారు ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా.

కంటైనర్‌లో స్మగ్లింగ్?

రూ. 2.25 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో : నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్ర - ఒరిస్సా ప్రాంతాల నుంచి కంటైనర్ లో గంజాయిని గుట్టుగా తరలిస్తుండగా ఆదిలాబాద్ జిల్లా పోలీసులు మహారాష్ట్ర సరిహద్దుల్లో పట్టుకున్నారు. వీటి విలువ రూ.2 కోట్ల 25 లక్షలు ఉంటుందని తెలిపారు. వివరాల్లోకి వెళితే .. ఆంధ్ర - ఒరిస్సా ప్రాంతం నుంచి గంజాయిని ఓ కంటైనర్?లో తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తుండగా ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్ర సరిద్దులోని లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం పట్టుకున్నారు.ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడి గంజాయి మత్తు పదార్థాలకు మహారాష్ట్ర, యూపీలో అధికంగా డిమాండ్ ఉండడంతో సాధారణ సరుకుల రవాణా చేస్తున్నట్టు నమ్మిస్తూ మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుండగా.. తెలంగాణ సరిహద్దుల్లో నిఘా పెట్టి కంటైనర్ లో సంచుల్లో ఉన్న గంజాయిని పట్టుకున్నారు.

మూసీ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లా

రేవంత్‌ను నిలదీసిన కెటిఆర్

పేజీ 2లో

లడ్డు వివాదం వెనక ఉంది బీజేపీనా..

జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనపై మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి స్పందించారు. తిరుమల లడ్డు వివాదం వెనక బీజేపీ కుట్ర ఉందంటూ అనుమా నం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డు కల్తీ అయిందన్న వివాదంలో వాస్తవాలు ఏమిటి, జరిగింది ఏంటి అన్న విషయాలు మాత్రమే చర్చిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినకు ండా ఉంటాయన్నారు.

వరద నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలి..- కమిషనర్ ఆమ్రపాలి

హైదరాబాద్ సిటీ: నీలగిరి వార్త ప్రతినిధి

వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో వరద నిలువకుండా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్లు, వివిధ విభాగాల హెచ్‌వోడీలతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల సమయంలో నీరు నిలిచే చోట శాశ్వత పరిష్కారం చూపాలని, ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక అందజేయాలని సూచించారు.

దేశంలోనే అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్

రాజ కుటుంబంలా దేశాన్ని దోచేశారు

కాంగ్రెస్ పెద్దలపై మోడీ విసుర్లు

హర్యానాలో అల్లుడు అరాచకాలు

అవినీతి, బంధుప్రీతికి కాంగ్రెస్ బ్రాండ్ అంబాసిడర్

రిజర్వేషన్ ల వ్యతిరేకత, ద్వేషం కాంగ్రెస్ డిఎన్ ఎ

హర్యాన ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పై మోడీ ఆగ్రహం

సోనేపట్ హర్యానా నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ దేశంలోనే అత్యంత అవినీతి కుటుంబమని విరుచుకుపడ్డారు ప్రధాని మోడీ. 10 ఏళ్ల క్రితం హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో అందరికీ తెలుసు అన్నారు. ఇక్కడ రైతుల భూములు దోచుకున్నారని, , రాష్ట్రాన్ని దళారీలకు , అల్లుడులకు అప్పగించారని ఫైర్ అయ్యారు. హర్యానలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నేడు గోహనా, సోనిపట్‌లో లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ఆశ్రిత పక్షపాతాన్ని పెంచుతోందని ఆరోపించారు. ప్రధాని తన ప్రసంగంలో రైతులు, దళితులు, కుటుంబ వాదాన్ని ప్రస్తావించారు.. హర్యానాలో ఓటింగ్ రోజు దగ్గరపడుతున్న కొద్దీ బీజేపీకి మద్దతు పెరుగుతోందని అన్నారు.కాంగ్రెస్‌కు ఎక్కడ అవకాశం దొరికినా, ఎక్కడ అడుగు పెట్టినా అవినీతి, బంధుప్రీతి తప్పవని మీ అందరికీ తెలుసు. మన దేశంలోని ప్రభుత్వ వ్యవస్థలో అవినీతిని సృష్టించి, పెంచి పోషిస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మోదీ ఆరోపించారు. రైతుల ప్రయోజనాల నిమిత్తం హర్యానాలోని బిజెపి ప్రభుత్వం రైతుల నుండి 24 పంటలను ఎంఎస్‌పికి కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, తక్కువ ధరతో పంటలను కొనుగోలు చేయడాన్ని బీజేపీ అసహ్యించుకుందన్నారు. హర్యానాలో గత పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం ఉందని అన్నారు. కానీ తమ ప్రభుత్వంపైనా, మన ముఖ్యమంత్రిపైనా ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేదన్నారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో హర్యానా నేడు వ్యవసాయం, పరిశ్రమల పరంగా దేశంలోని అగ్ర రాష్ట్రాలలో అగ్రస్థానంలో ఉందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ రాజకుటుంబం నుండి దేశానికి ప్రధానమంత్రిగా ఎవరు వచ్చినా రిజర్వేషన్లను ఎప్పుడూ వ్యతిరేకించారని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకత, రిజర్వేషన్ ద్వేషం ఇవన్నీ కాంగ్రెస్ డీఎన్ ఏలోనే ఉన్నాయి. ఎస్సీ/ఎస్టీ/ఓబీసీల భాగస్వామ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ దూరం చేసిందన్నారు. దళితులకు రిజర్వేషన్లు కల్పించిన ఏకైక నాయకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని, లేకుంటే ఓబీసీ మాదిరిగానే దళితులు కూడా రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ ఓటమికి ఎదురుచూడాల్సి వచ్చేదన్నారు. ఈ ఎన్నికలలో బిజెపి విజయం సాధించడం తథ్యమని అన్నారు మోడీ.

35 వేల పోస్టులకు త్వరలో నోటిఫికేషన్

ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కీ బేసిక్ నాలెడ్జి ఉంటలేదు

గంజాయి, డ్రగ్స్ పెడ్లర్‌గా మారుతున్న విద్యార్థులు

ఉపాధి అవకాశాలతోనే సన్మార్గంలోకి యువత

సరైన ప్రమాణాలు పాటించని కళాశాలపై చర్యలు

స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

త్వరలోనే మరో 35 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ బీఎఫ్ఎస్ఐ స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను గుర్తించామని, అన్ని శాఖల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నిరుద్యోగ తీవ్రతను గుర్తించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వెబ్ సైట్లో 30 లక్షల మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నారని, కానీ రాష్ట్రంలో 50 నుండి 60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వెల్లడించారు. ఉద్యోగాల భర్తీని బాధ్యతగా తీసుకుని ఆచరణలో పెడుతున్నామని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ తీరు వల్ల

గత ప్రభుత్వ తీరు వల్ల రాష్ట్రంలో పదేళ్ల తర్వాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రనా నిరుద్యోగ సమస్య తీరదన్నారు. అందుకే ప్రైవేట్ సెక్టార్ల కూడా యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టిపెట్టామని చెప్పారు. ప్రస్తుతం పరిశ్రమలు, నిరుద్యోగులకు మధ్య గ్యాప్ ఉందని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్శిటీ ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు.

గంజాయి, డ్రగ్స్ పెడ్లర్‌గా విద్యార్థులు

గంజాయి, డ్రగ్స్ తీసుకోవడమే కాకుండా వాటిని అమ్ముతూ పెడ్లర్‌గా మారుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ తెలంగాణకు ప్రమాదకరంగా మారాయన్నారు. మాదక ద్రవ్యాలపై పోరాటంలో యువత ముందండాలని పిలుపునిచ్చారు. అసాంఘిక చర్యలకు యువత పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నామన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించని కళాశాలలపై చర్యలు

ప్రస్తుతు ఇంజనీరింగ్ విద్యార్థులకు బేసిక్ నాలెడ్జి ఉండడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. సరైన ప్రమాణాలతో విద్యా అందించాలని ఇంజనీరింగ్ కళాశాల యాజమానులకు సూచించారు. సరైన ప్రమాణాలు పాటించకపోతే కళాశాలలపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

ఉద్యమ స్ఫూర్తితో కలసికట్టుగా పని చేశాం

వరద బాధితులను అన్ని విధాల ఆదుకున్నాం

అందరి సమీష్టి కృషితోనే ఇది సాధ్యమైంది

ఏకంగా రూ 400 కోట్లు దాతలు విరాళాలిచ్చారు

ఇప్పటి వరకు బాధితులకు రూ.602 కోట్లు సాయం చేశాం

వరదల వల్ల రూ.6వేల కోట్ల నష్టం.. 47 మంది మృతి

బాధిత ఒక్కొ కుటుంబానికి రూ 25 వేల సాయం

నష్టపరిహారం సొమ్మును ఖాతాలలో జమ చేసిన

చంద్రబాబు

అమరావతి: నీలగిరి వార్త ప్రతినిధి

వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ కలెక్టరేట్ లో నేడు జరిగిన వరద బాదితులకు నగదు సాయం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం తన చేతుల మీదగా పలువురికి నష్టపరిహారం అందజేశారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ నుంచి నేరుగా నష్టపరిహారం సొమ్మును చంద్రబాబు బాధితుల ఖాతాల్లో జమచేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వరద సహాయక కార్యక్రమాలలోనే ఎక్కువ సమయం వెచ్చించానని అన్నారు. రూ. 400 వందల కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధికి వచ్చాయని.. వరద సహాయ కార్యక్రమంలో అధికారులు మంత్రులు ఒక స్పిరిట్‌తో పనిచేశారని చెప్పారు. ఇంత పెద్ద ప్రకృతి విపత్తులో తనతో పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది 10 –11 రోజుల పాటు నిర్విరామంగా పని చేశారని చంద్రబాబు కొనియాడారు. వరద నీటిలో ఉన్న బాధితులకు అన్ని రకాలుగా సాయం అందించే ప్రయత్నం చేశామన్నారు. ఇంత పెద్ద విపత్తులో చిన్న చిన్న ఇబ్బందులు కూడా ఉంటాయని, ఆఖరు బాధితుడికి కూడా సాయం అందలన్నదే తమ లక్ష్యమని సీఎం వ్యాఖ్యానించారు.“పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచిబయటపడగలిగాం. విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు అని అన్నారు

బాధితులకు రూ.602 కోట్లు విడుదల

ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ. 602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం. నష్టపోయిన పంటలకు సాయం అందిస్తున్నాం. ఇళ్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం” అని చంద్రబాబు తెలిపారు.

రికార్డ్ స్థాయిలో బుడమేరుకు వరద

బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొక్లెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులను ఫైర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఈ విపత్తును అందరి సహకారంతో ఎదుర్కొన్నాం.. ప్రస్తుతం అందరికి సాయం అందజేస్తున్నాం అని అన్నారు చంద్రబాబు.

మూసీ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లా

రేవంత్‌ను నిలదీసిన కెటిఆర్

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

తమ హయాంలో హైదరాబాద్‌ను మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో ఎస్టీపీ(మురుగు శుద్ధి కేంద్రం)లను ప్రారంభించామని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఫతేనగర్ ఎస్టీపీ(మురుగు శుద్ధి కేంద్రం)ని ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి నేడు పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్ మహా నగరాన్ని ఒక విశ్వనగరంగా తీర్చిదిద్దాలనే దృఢ కసంకల్పంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో జీహెచ్ఎంసీ పరిధిలో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే 20 కోట్ల లీటర్ల మురికి నీటిని సంపూర్ణంగా శుద్ధి చేయాలనే ఉద్దేశంతో రూ. 4 వేల కోట్లతో 31 ఎస్టీపీలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అయితే ఈ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమ హయాంలో మొత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు.

లక్ష కోట్లతో మూసీ ప్రక్షాళనా?

”మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం జరుగుతోంది. దీని టెండర్లను పాకిస్థాన్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరు మూసీ నదిలోకి వెళ్తోంది. 94 శాతం స్వచ్ఛమైన నీరు వెళ్తున్నప్పుడు మళ్లీ శుద్ధి ఎందుకు? ఈ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా?” అని కేటీఆర్ ప్రశ్నించారు. దీని కోసమే రూ.వేలు, లక్షల కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోందన్నారు.

డబుల్ బెడ్ రూం నిర్మాణాలపై మీపన్నీ అబద్దాలే ..

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్ధాలు చెప్పారని విమర్శించారు కెటిఆర్ . ఇప్పటిదాకా మీరు చెప్పినవి అబద్ధాలు అని తేలిపోయింది.. హైదరాబాద్‌లో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కట్టలేదు అని గతంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క మాట్లాడారు. నాడు తలసాని శ్రీనివాస్ యాదవ్ దగ్గరుండి భట్టికి డబుల్ బెడ్రూం ఇండ్లు చూపించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో 12 వేల ఆక్రమణలు ఉన్నాయని సీఎం చెప్పారు. వాటిని తొలగించి బాధితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పారు. మేం డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టకపోతే మీరు ఎక్కడ్నుంచి ఇస్తున్నారు..? ఇప్పటిదాకా మీరు చెప్పినవి అబద్దాలు అని తేలిపోయింది. కేసీఆర్ చేసిన మంచి పనని ఒప్పుకోక తప్పట్లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

పబ్లిసిటీ స్టంట్ల చేయవద్దు ..

మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి నేతృత్వంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం సేకరిస్తే దాన్ని రద్దు చేసి ఫ్యూచర్ సిటీ అని, ఇంకోటి అని రకరకాల డ్రామాలు ఆడుతున్నారు. మూసీకి సంబంధించి మూసీ సుందరీకరణ పేరిట కొత్త నాటకాలు ఆడుతున్నారు. మీరు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి. రైతుభరోసా అందించండి.. పబ్లిసిటీ స్టంట్లతో ఎక్కువ రోజులు మాయ చేయలేరు. హైదరాబాద్ ప్రజలకు మేం చేసిన పని బాగా తెలుసు. లింకు రోడ్లు, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, స్మశాన వాటికలు, లైబ్రరీలు కట్టాం. ఇవన్నీ ప్రజల దృష్టిలో ఉన్నాయని తెలిపారు. పేదలకు ఒక న్యాయం.. పేదోళ్లకు ఒక న్యాయం ఉంది. పేదోళ్లను బుల్డోజర్ల కింద నలిపేస్తున్నారు. బాధితులకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించండి.. ఆలస్యం చేయకండి. పుస్తకాల కోసం వేద శ్రీ మాట్లాడిన మాటలు వింటే గుండె బరువెక్కిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

వరద సమయంలో ఉద్యమస్ఫూర్తితో పనిచేశాం

ప్రజల కష్టాల్లో అందరు ఒక్కటై పనిచేశారు

సిఎం సహాయనిధికి భారీగా చేయూత

400కోట్ల సాయం అందిందన్న సిఎం చంద్రబాబు

విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందు కెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ‘పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగాం. విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు. సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర. నాతో పాటు ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేశారు. వరద నీటిలో బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశాం. బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొ÷–లకెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులన్గు ÷ర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త

సంపాదకీయం...

దిసనాయకె ముందున్న సవాళ్లు

శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకె సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. 1948లో బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన లంకలో ఒక కమ్యూనిస్టు పాలనా బాధ్యతలు చేపట్టటంతో చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఐదు సంవత్సరాల క్రితం నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్.పి.పి) అభ్యర్థిగా కేవలం 3.16 శాతం ఓట్లు తెచ్చుకున్న వామపక్ష నేత ఇప్పుడు 42.3 శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో నిలవటం, రెండవ ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపులో 55.89 శాతం ఓట్లతో విజయం సాధించటం చిన్న విషయమేమీ కాదు. సోవియట్ యూనియన్, తూర్పు ఐరోపా సోషలిస్టు రాజ్యాల పతనం తరువాత ప్రపంచంలో కమ్యూనిస్టులకు ఎదురుగాలి వీచిందన్నది వాస్తవం. కమ్యూనిస్టులపై ప్రచ్ఛన్న యుద్ధంలో విజేతలం తామే అని ప్రకటించుకున్న వారి కలలు కల్లలే అని తరువాత జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. వాటిలో తాజాగా శ్రీలంక చరిత్రకెక్కింది. తాజా ఎన్నికలలో ఎన్‌పిపి అభ్యర్థి తొలి రౌండ్‌లో 42.3 శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ ఎస్ఎల్‌పి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76 శాతం, ప్రస్తుత అధ్యక్షుడు రానిల్ విక్రమ సింఘే 17.27 శాతం ఓట్లతో మూడవ స్థానంలో ఉన్నారు. మిగిలిన ఓట్లను 35 మంది ఇతర అభ్యర్థులు తెచ్చుకున్నారు. అక్కడి విధానం ప్రకారం ప్రతి ఓటరూ ముగ్గురికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయవచ్చు. సగానికి పైగా ఓట్లు తెచ్చుకున్న వారినే విజేతగా ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో మొదటి ఇద్దరిని మినహాయించి మిగిలిన వారిని పోటీ నుంచి తొలగిస్తారు. వారికి వచ్చిన ఓట్లలో రెండవ ప్రాధాన్యతా ఓట్లు ఎవరికి వేశారో వారికి కలిపి 50 శాతం పైగా తెచ్చుకున్నవారిని విజేతగా నిర్ధారిస్తారు. ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం రావటంతో ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రపంచం నిరంతరం మారుతూ ఉంటున్నపుడు ప్రతిదీ మార్పుకు గురవుతుందన్నది నమ్మకం కాదు, ఒక శాస్త్రీయ భౌతిక వాస్తవం. ఎక్కడైతే కమ్యూనిజం విఫలమైందని విజయ గీతాలాపన చేశారో అదే అమెరికాలో, ఇతర అలాంటి దేశాల్లో ఇప్పుడు పెట్టుబడిదారీ విధానం విఫలమైందని వినిపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయంగా సోషలిజం గురించి ఆసక్తి వ్యక్తమౌతున్నది. పలు రకాల భావజాలాలు కలిగిన వారందరికీ అవకాశం ఇచ్చిన జనం తగిన సమయం వచ్చినపుడు వామపక్ష శక్తులకు మాత్రం ఎందుకు ఇవ్వరంటూ అనేక మంది తగిలిన ఎదురుదెబ్బలను తట్టుకొని అరుణ పతాకను అలాగే సమున్నతంగా ఎగరేస్తూ అచంచల విశ్వాసంతో ఉన్నారు. అలాంటి వామపక్ష శక్తులు లంకలో జన సమ్మతిని పొందాయి. అనేక రకాలుగా విష ప్రచారం చేస్తున్నప్పటికీ లాటిన్ అమెరికా దేశాల్లో అనేక చోట్ల వామపక్ష శక్తుల మీద జనం విశ్వాసం ఉంచారు. దక్షిణాఫ్రికా అధికార కూటమిలో కమ్యూనిస్టులు ఒక ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. నేపాల్లో తిరుగులేని శక్తిగా వామపక్షాల ఉన్నాయి. ఇప్పుడు వాటి సరసన శ్రీలంక చేరింది. దాని గురించి ఇరుగుపొరుగు దేశాలన్నింటా ముఖ్యంగా మన దేశంలో దీని గురించి చర్చ జరగటం అనివార్యం. తప్పుడు విధానాలు అనుసరించి శ్రీలంకను దివాలా తీయించిన పాలకులను రెండు సంవత్సరాల క్రితం లంకేయులు తరిమికొట్టారు. ఆ పరిణామాల గురించి ఎంతో చర్చ జరిగింది. అలాంటి చోట కమ్యూనిస్టులను ఎలా ఎన్నుకున్నారబ్బా అని అదేమాదిరి జనం ఇప్పుడు ఆలోచిస్తారు. అలాంటి మధనం మన దేశంతో సహా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రతిదేశ పాలకుల్లో వణుకు పుట్టించటం అనివార్యం. మార్క్సిజం-లెనినిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం. దాన్ని అన్ని చోట్లా రూళ్ల కర్రలా ఒకే మాదిరి వర్తింపచేయాలని చూసిన కొన్ని పార్టీలకు ఎదురు దెబ్బలు తగిలాయి. ప్రతి దేశ విప్లవం తనదైన పద్ధతిలో ఉంటుంది తప్ప ఏదో ఒక నమూనాలో జరగదు. చైనా మార్గంలోనో రష్యా మాదిరో వస్తుందని భావించిన వారు దుందుడుకు, మితవాద చర్యలకు పాల్పడటంతో అనేక చోట్ల ఉద్యమం దెబ్బతిన్నది. యూనిఫాం అంటే ఏకరూపం ఉండాలి తప్ప అందరికీ ఒకే కొలతలని కాదు. అలాగే మార్క్సిస్టు శాస్త్రీయ సిద్ధాంతాన్ని కమ్యూనిస్టు పార్టీలు తమ దేశాలు, పరిస్థితులకు అన్వయించుకోవాల్సి ఉంది. ఆ అవగాహనపై వచ్చిన తేడాలే పలు కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల ఏర్పాటుకు దారితీశాయి. అలాంటిదే శ్రీలంకలో జనతా విముక్తి పెరుమన (సంఘటన). దానితో పాటు మరో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజాసంఘాలు కలసి నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్.పి.పి) పేరుతో ఒక కూటమిగా పోటీ చేశాయి. ఏడున్నరద శాబ్దాలుగా వివిధ పార్టీలను చూసిన జనం వాటి మీద విశ్వాసం కోల్పోయి వామపక్ష అభ్యర్థికి ఓట్లు వేశారు. గతంలో తుపాకి చేతపట్టి విప్లవాన్ని తీసుకువచ్చేందుకు రెండుసార్లు జనతా విముక్తి పెరుమున విఫలయత్నం చేసింది. ఇప్పుడు బాలట్ ద్వారా అధికారాన్ని పొందింది. తాజా విజయం దాని చరిత్రలో ఒక ప్రధాన మలుపు. అధ్యక్ష పదవిలో కొలువుదీరిన వామపక్ష కూటమి పార్లమెంటులో కూడా ఆధిక్యతను సంపాదించాల్సి ఉంది.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త

బిజినెస్..

అందనంత స్థాయికి అపరంజీ

న్యూఢిల్లీ :

బంగారం సామాన్యుడు కొనలేని స్థాయికి చేరింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధానాలతో ప్రపంచ మార్కెట్‌లో అపరంజి ధర అందనంత స్థాయికి ఎగుస్తోంది. మంగళవారం అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం ధర 0.22 శాతం పెరిగి 2658.30 డాలర్లకు చేరి ఆల్‌టైం గరిష్ట స్థాయిని తాకింది. మున్ముందు వడ్డీ రేట్లను మరింత తగ్గిస్తామని యుఎస్ ఫెడ్ రిజర్వు ప్రకటించడంతో పసిడిపై పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో ధర పెరుగుతోంది. సోమవారం ఔన్స్ బంగారం 0.04 శాతం పెరిగి 2647.30 డాలర్లుగా చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లోనూ మంగళవారం 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.210 పెరిగి ఏకంగా రూ.76,510కి చేరింది. 22 క్యారెట్లపై రూ.200 పెరిగి రూ.70,150గా నమోదయ్యింది. కిలో వెండి ధర రూ.93వేలకు ఎగిసింది. అమాంతం ఎగిసిన బంగారం, వెండి ధరలు ప్రస్తుత పండగ సీజన్‌లో వినియోగదారులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాయి.

ఎగిసి.. పడిన మార్కెట్లు

ఇంట్రాడేలో 85వేల మార్క్‌కు సెన్సెక్స్

ముంబయి :

దేశీయ స్టాక్ మార్కెట్లు ఆల్‌టైం రికార్డ్‌లను కొనసాగిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో



మంగళవారం ఇంట్రా ట్రేడింగ్‌లో సెన్సెక్స్ తొలిసారి 85వేల మార్క్‌ను అధిగమించింది. ఆల్‌టైం గరిష్ట స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో తుదకు 14.57 పాయింట్ల నష్టంతో 84,914 వద్ద ముగిసింది. ఉదయం 84,861 వద్ద ప్రారంభమైన సూచీ.. ఇంట్రాడేలో 85,163 గరిష్టాలను నమోదు చేసింది. ఇదే బాటలో నిఫ్టీ ఇంట్రాడేలో 26,011.55 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి ఒక్క పాయింట్ లాభంతో 25,940 వద్ద ముగిసింది. సూచీలు రోజంతా ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టైటాన్ షేర్లు అధికంగా నష్టపోయాయి.

ఫస్ట్ టైమ్ 85 వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్

న్యూఢిల్లీ :

దేశీయ స్టాక్ మార్కెట్లు ఉన్నత శిఖరానికి చేరుకున్నాయి. సెన్సెక్స్ మొదటిసారి 85,000 మార్కును దాటింది. ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడమే దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ప్రారంభమై, తరువాత క్రమంగా లాభాల్లోకి వెళ్లాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం, ఆసియా మార్కెట్లు ఆశాజనకంగా ఉండడంతో సెన్సెక్స్ మరో మైలురాయి 85 వేలు దాటింది. సోమవారం గ్లోబల్ మార్కెట్లు లాభాల్లో ముగియడం కూడా కలిసొచ్చింది. మంగళవారం ఉదయం 10:05 గంటల సమయానికి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 80.74 పాయింట్లు పెరిగి 85,009.35 వద్ద, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజి నిఫ్టీ 50 సూచీ 29.15 పాయింట్లు వృద్ధి చెంది 25,968.20 వద్ద కొనసాగుతోంది. కాగా, స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పుంజుకుంటుండటంతో గత 3 రోజుల్లో మదుపరుల సంపద రూ.8 లక్షల కోట్లకు పైగా పెరిగింది. దీంతో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.4,76,03,923.17 కోట్లకు చేరింది. రూ.1.8 లక్షల కోట్ల నష్టం.

27 నుంచి మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్

హైదరాబాద్ :

ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ మీషో ప్రస్తుత పండగ సీజన్ సందర్భంగా సెప్టెంబర్ 27 నుంచి మీషో బ్లాక్ బస్టర్ సేల్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు అనేక సరసమైన ఎంపికలను అందించడానికి దీన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. 30 కేటగిరీలలో 20 లక్షల మంది విక్రయదారులు దాదాపు 12 కోట్ల ఉత్పత్తులను తమ వేదికపై విక్రయానికి అందుబాటులోకి తెస్తున్నారని తెలిపింది.

మివి నుంచి టిడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్‌ల ఆవిష్కరణ

హైదరాబాద్ :

దేశీయ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి ఆడియో పరికరాల పరిశ్రమలో తనదైన శైలిలో 'హియర్ క్లియర్' క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. అదే విధంగా సూపర్‌పాడ్స్ ఇమ్మర్సియో టిడబ్ల్యూఎస్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొంది. తమ తాజా ఫ్లాగ్‌షిప్ శ్రేణీ టిడబ్ల్యూఎస్ ఇయర్‌బడ్‌లు, సూపర్‌పాడ్‌లను విడుదల చేయటంతో, ప్రీమియం టిడబ్ల్యూఎస్ కేటగిరీలో 10 శాతం మార్కెట్ వాటాను సాధించాలని మివి లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సంస్థ సహ వ్యవస్థాపకులు, సిఎంఒ మిధులా దేశభక్తుని తెలిపారు. తమ ఉత్పత్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ లభ్యమవుతాయన్నారు.

పలు గెలాక్సీ సిరీస్‌లపై ప్రత్యేక తగ్గింపులు

గూర్‌గావ్ :

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎస్, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్లపై ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తున్నట్లు తెలిపింది. గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఇ అసలు ధర రూ.54,999 కాగా.. దీన్ని రూ.27,999కు అందిస్తున్నట్లు పేర్కొంది. గెలాక్సీ ఎస్ 23 ధరను రూ.74,999 నుండి రూ.37,999కి తగ్గించినట్లు తెలిపింది. రూ.1,09,999 గెలాక్సీ ఎస్23 అల్ట్రాను రూ.69,999కే అందుబాటులో ఉంటుందని పేర్కొంది. గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా అసలు ధర రూ. 1,29,999 కాగా ఇప్పుడు కేవలం రూ.1,09,999కు అందుబాటులో ఉంటుందని తెలిపింది.



మాగుంట కుటుంబంలో విషాదం : మాజీ ఎంపీ పార్వతమ్మ మృతి

బ్యూరో ఇంచార్జీ(కంచర్ల నాగేశ్వరరావుగౌడ్) : నీలగిరి వార్త

ప్రకాశంజిల్లాలో మాగుంట కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది.ఒంగోలు పార్లమెంటు మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ (77) అనారోగ్యంతో చెన్నైలో మృతి చెందారు.ఈమె ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి వదిన, మాజీ ఎంపీ దివంగత నేత మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి.ఆమె వయస్సు రీత్యా అనారోగ్యంతో ఉన్న సమయంలో ఇటీవల వారి కుమారుడు విజయ్ బాబు మృతి చెందారు.దీంతో ఆమె ఆరోగ్యం మరింత క్షీణించింది.గత కొన్ని రోజుల నుంచి చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

పార్వతమ్మ పార్థివదేహాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు...

ప్రకాశంజిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "థాలి భజావో" కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ (77) అనారోగ్యంతో చెన్నైలో మృతి చెందారు.ఆమె మృతి పట్ల చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వంలో ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలంటూ ఆ భగవంతుని ప్రార్థిస్తూ బహిరంగ ర్యాలీలోనే రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేయడం జరిగింది.అనంతరం నెల్లూరు నగరంలోని మాగుంట సుబ్బిరామరెడ్డి స్వగృహంలో పార్వతమ్మ పార్థివ దేహానికి షేక్ సైదా ఆయన మిత్ర బృందంతో కలిసి స్వయంగా వెళ్లి మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుర్కపల్లి నాగలక్ష్మి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్ ,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కైపు వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మ పార్థివదేహన్నికీ నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా నేతలు

నేడు నెల్లూరులో పార్వతమ్మ అంత్యక్రియలు...

మాగుంట పార్వతమ్మ(వదినమ్మ) ఆకస్మిక మృతి మా కుటుంబంలో తీవ్ర విషాదం నింపిందని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పార్వతమ్మ మృతితో కుటుంబ పెద్దను కోల్పోయామని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థించారు.రేపు నెల్లూరులో మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు జరగనున్నాయంటూ ఆయన తెలిపారు.

ప్రక్షాళన సాధ్యమే- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :



మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వాయు వేగంలా మున్సిపాలిటీలోని బస్తీలను, కార్మిక వాడలను, మార్కెట్, అంగడి ప్రాంతాలను సందర్శిస్తూ అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల పై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఇటీవల మార్కెట్ ప్రాంతంలో మురికి కాలువలను మూసివేసి వాటి పై చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు యంత్రాలతో కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. మార్కెట్ వ్యాపారులు ప్రముఖుల విజ్ఞప్తి పూచీకత్తుతో గురువారం వరకు సమయం ఇచ్చారు. ఈ క్రమంలో వ్యాపారుల మధ్య ఐక్యత లోపం కారణంగా ఒకరిపై మరొకరు మండిపడుతు

మార్కెట్ వ్యాప్తంగా ఎవరికీ వారు చేసిన అక్రమ నిర్మాణాల చిట్టా గురించి కమిషనర్ కు వివరించారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా తాము పని చేస్తున్నట్లు ఎవరైనా ఆటంకం కలిపిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను శుభ్రపరచడం మాత్రమే కాదని ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా పని చేయడం కూడా అభివృద్ధిలో భాగమే అని స్పష్టత ఇచ్చారు.

నల్ల బ్యాడ్జ్ లతో నాయకుల నిరసన.

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి ఏరియాలోని జిఎం కార్యాలయం ఎదుట బుధవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జ్ లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏరియా నాయకులు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్ మాట్లాడుతూ భూగర్భంలో రాకాని బొగ్గు వెలికితీయడం కోసం కార్మికులు ప్రాణాలను పణంగా పెడుతున్నారు. అలాంటి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని అన్నారు. ఎప్పటికయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఆలోచన చేయాలని లేనిపక్షంలో మరో ఉద్యమం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అనంతరం ఎస్ ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జంగిల్ రవీందర్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఓరుగొండ రాజశేఖర్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి హెచ్ వెంకటరమణ, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ బెల్లం అశోక్, దాసరి శ్రీనివాస్, ఈశ్వర్, సారంగపని, కొండల్ రావు, మధుసూదన్, తోట రాజిరెడ్డి, శివ, జి.తిరుపతి, వై.శ్రీనివాస్, చక్రపాణి, బబ్బేరు మల్లేష్, హైమద్, సాయి, శ్రీనివాస్ తోట తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

స్వచ్ఛతా హి సేవలో భాగంగా మందమర్రి మున్సిపాలిటీలోని వివిధ వార్డులల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. మందమర్రి జిఎం కార్యాలయం సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పరిసరాలను అలాగే బహిరంగ వ్యాయమశాల, చిన్నారుల ఆట స్థల ప్రాంతాలను బుధవారం సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు వెంట బ్యాంక్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటరమణ, రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ ఇంజనీర్ సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్లు ప్రదీప్ కుమార్, పున్నం చందర్, వసంత్, హెల్త్ అసిస్టెంట్ సమీర్, పబ్లిక్ హెల్త్ వర్కర్ రాజశేఖర్, సిస్టం మేనేజర్ శిరీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ , డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ శ్యాంబాబు, ఎం ఐ ఎస్ ఆపరేటర్ కుమార్, సిస్టం అసిస్టెంట్ ప్రభాకర్, ఇన్చార్జి టిఎంసి రఘురాం, మెప్మా రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

సీఐడీ ఐజీగా వినీత్ బ్రిజ్‌లాల్...

ఏపీలో 16 మంది ఐపీఎస్?ల బదిలీ...

ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు...

పీ అండ్ ఎల్ ఐజీగా ఎం.రవిప్రకాశ్...

ఇంటెలిజెన్స్ ఐజీగా రామకృష్ణ బదిలీ...

ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఫకీరప్ప బదిలీ...

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

రాష్ట్రంలో 16 మంది ఐపీఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వం బదిలీ చేసింది.ఈ మేరకు సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.సీఐడీ ఐజీగా వినీత్ బ్రిజ్ లాల్ బదిలీ అయ్యారు. ఎం రవి ప్రకాశ్ పీ అండ్ ఎల్ ఐజీగా బదిలీ అయ్యారు. పీహెచ్‌డీ రామకృష్ణను ఇంటెలిజెన్స్ ఐజీగా బదిలీ చేశారు.ఫకీరప్పను ఇంటెలిజెన్స్ ఎస్పీగా



బదిలీ చేశారు.ఆర్ ఎన్ అమ్మిరెడ్డికి డీజీపీ కార్యాలయంలో డీఐజీ అడ్మిన్?గా పోస్టింగ్ ఇచ్చారు.సీహెచ్ విజయరావుకి రోడ్ సేఫ్టీ అథారిటీగా డీఐజీ పోస్టింగ్ ఇచ్చారు.సిద్ధార్ద్ కౌషల్?కి శాంతి భద్రతల ఏఐజీగా పోస్టింగ్ ఇచ్చారు.మేరీ ప్రశాంతిని విశాఖ శాంతి భద్రతల డీసీపీ2గా నియమించారు.తుహిన్ సిన్హాను అనకాపల్లి ఎస్పీగా, ఎం.దీపీకను ఏపీఎస్పీ 3 బెటాలియన్ కమాండెంట్?గా, జి.రాధికకు ఒంగోలులోని పోలీసు ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్?గా పోస్టింగ్

ఇచ్చారు.ఆరిఫ్ హఫీజ్?కి ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.కేఎస్?ఎస్?వీ సుబ్బారెడ్డిని పీటీఓ ఎస్పీగా నియమించారు.బాపూజీ అట్టాడను పోలీసు హెడ్ క్వార్టర్స్?లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.కే.తిరుమలేశ్వర్ రెడ్డిని ఎన్టీఆర్ కమిషనరేట్?లో క్రైమ్ డీసీపీగా,కేవీ శ్రీనివాసరావును పోలీసు హెడ్ క్వార్టర్స్?లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

బోటు కుట్రదారులను వదలబోం

అనంతలో దేవుడి రథం కాల్చేశారు

ఎవరు తప్పుచేసినా తప్పించుకోలేరు

వరదసాయం అందచేసిన సిఎం చంద్రబాబు

విజయవాడ,

ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్ల ఘటనలో ఖచ్చితంగా వైసీపీ కుట్ర ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బోట్లతో ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించారని మండిపడ్డారు. విజయవాడ కలెక్టరేట్‌లో వరద బాధితులకు నష్టపరిహారాన్ని సీఎం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... కనీస బాధ్యత లేకుండా ఆంబోతుల మాదిరి వ్యవహరించారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలో రథం కాల్చేశారన్నారు. బోట్ల విషయంలో కుట్ర పన్నిన వారిని అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. నేను అసమర్థుణ్ని కాను.. ఎవరు ఏం తప్పు చేసినా తెలిసేలా వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేస్తున్నాం. ఎవరైనా కుట్రలు పన్నితే ఖబడ్దార్ అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.వరద నష్ట పరిహారం కోసం 13వేల మంది అదనంగా దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు సాయం అందిస్తామన్నారు. అనర్హులు ఉంటే ఎందుకివ్వలేక పోయామో చెబుతామన్నారు. నేనిక్కడ బటన్ నొక్కడం లేదు.. బటన్ నొక్కి ఫూల్స్ చేయడం లేదు. నేరుగా బాధితుల ఖాతాలకే సాయం అందిస్తున్నాం. కుమ్మరిపాలెంలోని 38 వార్డులోకి నీరే రాలేదు.. ఇళ్లు మునగలేదు. కొందరు రెచ్చగొట్టి గొడవలు సృష్టించే ప్రయత్నం చేశారు. వరద సాయంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించను. ఎవరైనా డబ్బులు తీసుకుంటే తిరిగి ఇచ్చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్ గైడ్ లైన్స్ మించిన స్థాయిలో ఆర్థిక సాయం అందించామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా బాధితులకు సాయం అందిస్తున్నామని వెల్లడించారు. చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక సాయం అనేది కేంద్రం నిబంధనల్లో లేదని.. కానీ బాధితులను ఆదుకోవడానికి ముందుకొచ్చామన్నారు. పంట నష్టాన్ని కూడా భారీగా పెంచామని.. సేవల్లో టెక్నాలజీని వివియోగించుకున్నామని తెలిపారు. నారాయణ, నిమ్మల రామానాయుడు, అనిత ఫీల్డులో బాగా పని చేశారని కొనియాడారు. సీనియర్ ఆఫీసర్ సిసోడియా కూడా బాగా పని చేశారన్నారు. సేవల విషయంలో ఎవ్వరూ ఊహించని విధంగా చేశామన్నారు. గృహోపకరణాలు రిపేర్లు చేయించామని.. వాహనాలకు బీమా ఇప్పించామన్నారు. గ్యాస్ స్టౌలు కూడా బాగు చేయించాం. చిన్న వ్యాపారస్తులకు సాయం అందించాం. లోన్లు రీ-షెడ్యూల్ చేయించాం. కొత్త లోన్లు ఇప్పించాం. సర్టిఫికెట్లని ఉచితంగా ఇప్పిస్తున్నాం. విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ ఇప్పిస్తున్నాం అని సీఎం వెల్లడించారు. లైసెన్సుల్లేని కిరాణా షాపులకు కూడా సాయం అందించామన్నారు. భూ యజమానులకు కాకుండా వ్యవసాయం చేసే కౌలు రైతులకే బాధితులకు పరిహారం ఇచ్చామన్నారు. అలాగే ఇంటి యజమానులు నష్టపోయి ఉంటే.. వారికి.. లేకుంటే అద్దెకున్న వాళ్లకి సాయం అందించామన్నారు. త్వరలో ఆపరేషన్ బుడమేరు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇంకా కేంద్రం సమావేశాలు పెట్టుకుని.. ఏపీకి చేయాల్సిన వరద సాయంపై చెబుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 26-09-2024

05

రాత్రి కురిసిన వర్షానికి పొంగి పొర్లుతున్న గంటవాని పల్లె వాగు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 25. పెద్ద దోర్నాల మండలం, నల్లమల అడవి ప్రాంతంలో రాత్రి కురిసిన వర్షానికి,పెద్దవాగు అధికంగా ప్రవహించడంతో గంటవాని పల్లె గ్రామానికి, వెళ్లేందుకు వాహనాలు, మనుషులు వాగు దాటలేక అనేక ఇబ్బందులు పడు తున్నారు.గతంలో కురిసిన భారీ వర్షానికి బ్రిడ్జి అంతా కొట్టకపో పోయి నది.దీంతో ఆటోలు, మోటార్ సైకిళ్ళు,మనుషులు, వెళ్లాలంటే అనేక విధంగా నరకయాతన పడుతున్నారు. డి ఈ, తదితర అధికారులు వచ్చి పరిశీలించి నారు. అయితే ఎక్కడ ఏసిన గొంగళి అక్కడే ఉన్న చందనంగా, బ్రిడ్జిని నిర్మించాలని గంటవాని పల్లె గ్రామ సర్పంచి ఎక్కంటి రమాదేవి, ఎక్కండి వెంకటేశ్వర రెడ్డిలు అధికారులకు విన్నవించు కున్నారు.అధికారులు వచ్చి బ్రిడ్జిని పరిశీలించి వెళ్లారు.నల్లమల అడవి ప్రాంతంలోవర్షం కురిసినప్పుడు, వాగులు వంకలు పొర్లుతూ, ప్రవ హిస్తున్నప్పుడు,గంటవానపల్లె గ్రామానికి వాగును దాటి వెళ్లలేక అనేక ఇబ్బందులు పడు తున్నామని వెంకటేశ్వర రెడ్డతెలిపారు. కావున సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గంట వాని పల్లె గ్రామానికి బ్రిడ్జిని నిర్మించాలని సర్పంచి భర్త వెంకటేశ్వర రెడ్డి,గ్రామ ప్రజలు కోరారు.

జనవాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వినతుల వెల్లువ

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది : జనసేన కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో బుధవారం ఉదయం ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన జనసేన పార్టీ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు . వినతుల అందించిన వారి సమస్యను సంబంధిత అధికారులకు ఆదేశించి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.బాధితులు తెలిపిన సమస్యలు నమోదు చేసి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, లీగల్ సెల్ సభ్యులు,జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి,జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ , విజయవాడ ఈస్ట్ కో ఆర్డినేటర్ రావిపాటి సౌజన్య గారు,ప్రత్తిపాడు జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ గారు, జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషరావు ,స్టేట్ జాయింట్ సెక్రటరీ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు

తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో ఓటర్ల ప్రక్రియ కార్యక్రమం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 25. పెద్దదోర్నాల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని రాజకీయ నాయ కులతో ఓటర్ల ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా, ప్రభుత్వ ఉత్తరువుల మేరకు ఈ సమావేశం పెద్ద దోర్నాల తాసిల్దార్ కిన్నెర. శాంతి.ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద దోర్నాల మండల రెవెన్యూ సిబ్బంది. వీఆర్వోలు,మండలములోని కూటమి నాయకులు, టిడిపి మండల కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, టి ఎన్ టి యు సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, జనసేన పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.మంజు,చంటి,జనసేనపార్టీ మండల అధ్యక్షులు కేతి.వెంకటమోహన్ మురళి.బిజెపి నాయకులు తంగిరాల. శ్రీరామిరెడ్డి,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కో- ఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్‌గా గట్టు అల్తాఫ్

టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకు సమూచిత స్థానం

ఎమ్మిగనూరు నీలగిరి వార్త(25 సెప్టెంబర్) ఎమ్మిగనూరు పట్టణం కో - ఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్ గా గట్టు అల్తాఫ్ ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రతిపాదన పంపారు.ఈ సందర్భంగా గట్టు అల్తాఫ్ మాట్లాడుతూ టీడీపీలో కష్ట పడిన కార్య కర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి సమూచిత స్థానం కల్పించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని కల్పించిన టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజీవ్ గాంధీ విగ్రహం పట్ల ఉన్న శ్రద్ధ ప్రజల రక్షణ పట్ల లేకపోవడం బాధాకరం

టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మోమిన్ పేట్ మండల కేంద్రంలో ఇటీవల కుక్క కాటుకు గురైన బాలుడు మోయిస్ ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసి మరియు వైద్య సహాయం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మోమిన్ పెట్ మండల ఎంపీడీవోకి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించ వలసిందిగా అదేవిధంగా 25 వేల రూపాయలు ఎక్స్ క్రిషియా ప్రకటించాల్సిందిగా అదేవిధంగా ఆ కుక్క కాటుకు గురైన వ్యక్తులకు క్షమాపణ పత్రం ఇవ్వాల్సిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఈ జిలా వాసిగా చెపుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాజీవ్ గాంధీ విగ్రహం మీద పెట్టిన దృష్టిలో 50% దృష్టి ప్రజల రక్షణ కొరకై పెడితే చాలా బాగుంటుందని చెప్పడం జరిగింది అదేవిధంగా జిల్లా ఎస్పీ కి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తమ రక్షణను కోల్పో తున్నందుకు వైలేషన్ ఆఫ్ ఆర్టికల్ 21 కింద ప్రభుత్వ పెద్దల మీద అధికారుల మీద నోటీసులు జారీ చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తాను ఎంతోమంది కుక్కకాటు గురైన వాళ్లను పరామర్శించి మరియు అనేక మారులు నిరసన కార్యక్రమాలు వినతి పత్రాలు ఇస్తున్న ప్రభుత్వం అధికా రులు పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం బాధాకరమని చెప్పుకొస్తూ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది. మోమిన్ పెట్ మండలంలో ఒక్కొక్క గ్రామంలో లోపల మినిమం 500 కుక్కలకు పైగానే ఉన్నాయని వాటి పట్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అదే విధంగా నియోజకవర్గంలో జిల్లాల లోపల ప్రతి గ్రామంలోపల 500 కుక్కల పైననే ఉన్నట్లు చెప్పడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రకాంత్ ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు సమద్ , సర్పరాజ్ , మల్లేష్ గౌడ్ ఎల్లారెడ్డి , చందు గౌడ్ , ప్రవీణ్ , సల్మాన్ , రఫీ ,వెంకట్ గౌడ్ , ఎజాజ్ , తిరుపతి రెడ్డి , భాగ్యరాజు , మహేష్ , సురేష్ ,రాజపత్రి రెడ్డి , వెంకట్ గౌడ్ , మధుసూదన్ , ప్రశాంత్ , యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

స్పీకర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే నీ నాలుక కోస్తా

స్పీకర్ జీవితం తెల్ల కాగితం లాంటిది

మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు రాజకీయ అనుభవం లేదు

కౌన్సిలర్ జైతుపల్లి మురళి మాట్లాడుతూ

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని ఎట్లా అంటే కౌన్సిలర్ జై దు పల్లి మురళి అన్నారు. మాజీ ఎమ్మెల్యే ను రోడ్లపై తిరగనివ్వమని, వికారాబాద్‌కే రానివ్వమని ఆయన హెచ్చరిం చారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రజా భవన్ లో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాసారం సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ స్పీకర్‌ను అసభ్య పదజాలం తో తూలనాడడం సహేతుకం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం లో అత్యున్నత పదవి గవర్నర్ తరువాత స్థానం స్పీకర్ దేనని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తప్పులు ఏమైనా ఉంటే వాటిని చబితే మేము సరిదిద్దుకుంటా మన్నారు. పెద్దదూర కెసిఆర్ చిన్నదొర మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అనిహో ఆయన దెప్పిపరిచారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి ఆయన మాట్లాడుతున్నాడని కౌన్సిలర్ జైదుపల్లి మురళి ధ్వజమెత్తారు.

సెంట్ జాన్స్ ఇంజనీరింగ్ కాలేజీకి బస్సును నడపాలి

ఆర్పీఎస్ఎఫ్, ఆర్యూ ఎస్ఎఫ్

ఎమ్మిగనూరు నీలగిరి వార్త(25 సెప్టెంబర్) ఎమ్మిగనూరు నుంచి ఎర్రకోట సెంట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాల కీ బస్సు ని ఏర్పాటు చేయాలి ఆర్టీసీ సిఐ నాగరాజు కి ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్యూఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు కోరారు.బుధవారం స్థానిక ఆర్టీసీ సిఐ నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడతూ ఎమ్మిగనూరు నుంచి సెంట్ జాన్స్ కళాశాల కీ దాదాపు 150 మంది పైగా విద్యార్థులుకు బస్సు పాస్‌లు ఉన్నాయి.కానీ బస్ స్టాండ్ లో మాత్రం సమయ పాలనా పాటించకుండా ఇష్టానుసారంగా బస్సులు వస్తున్నాయి. దీనిపై విద్యార్థులు ఆర్టీసీ అధికారులును అడిగితే తిరిగి విద్యా ర్థులపైనే దుర్భాషలాడుతున్నారు. కళాశాలలకు విద్యార్థులు ఆలస్యంగా వెళ్లడంతో వారు తరగతులు కోల్పోతు న్నారు. ఇప్పటికి అయినా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యా ర్థులు కోసం బస్సుని ఏర్పాటు చేయాలని కోరారు.ఇందుకు ఆర్టీసీ సిఐ సానుకూలంగా స్పందించి సమయపాలన బస్సు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులు రాజేష్, మాలిక్,శివ,మధు పాల్గొన్నారు.

చిన్న గుడిపాడు, పెద్ద బొమ్మలాపురంలో పొలం పిలుస్తుంది

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర25. పెద్ద దోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు,పెద్ద బొమ్మలాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కా ర్యక్రమం బుధవారం జరిగింది.వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ ప్రస్తుతం తాగులో ఉన్న పత్తి, మిరప పంటలను,క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ సం దర్భంగా వ్యవసాయాధికారి జవహర్ లాల్ నాయక్ మా ట్లాడుతూ మిరప పంటలో సూక్ష్మ దాతులోపా లు రాకుండా నివారించడానికి,మిరప నాటిన 30 రోజుల నుండి నెలకొక్కసారి సూక్ష్మ పోషకాలు కలిపిన మిశ్రమాన్ని ఆగ్రోమిన్ మాక్స్ 2-5 గ్రాములు లేక ఫార్ములా నెం -6-2 గ్రామ్స్ లేక ఫార్ములానెం :4-3 గ్రాముల/ లీడర్ నీటిని కలిపి పిసికారి చేసినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని అ న్నారు. మరి ఈ పంట నమోదు,రైతులకు ఈ కెవైసినీ గురించి, సిసిఆర్‌సి కార్డులు, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథ కం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆర్టికల్చరల్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు,

ఎర్రగొండపాలెం "సబ్ రిజిస్ట్రార్" హేమలత సస్పెండ్

హేమలత పై క్రిమినల్ కేసు కూడా నమోదు చేయనున్నట్లుగా...?



బ్యూరో ఇంచార్జీ(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్): నీలగిరి వార్త ఎర్రగొండపాలెం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలత సస్పెండ్ అయ్యారు. స్థానికంగా ఓ భూమి రిజిస్ట్రేషన్ కు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఆమె వ్యవహరించారంటూ 'భూమి లేకపోతేనేం.. రిజిస్ట్రేషన్ చేస్తాం! 'అనే శీర్షికతో ఒక దిన పత్రికలో వార్తా కథనం వచ్చింది. దీని పై విచారణ జరిపి వాస్తవ నివేదికను ఇవ్వాలని జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయు లును కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు.పత్రికా కథనం వాస్తవమేనని,ప్రభుత్వ రికార్డులలో లేని సర్వే నంబరు (557-3)తో సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ నిర్ధారించి కలెక్టరుకు నివేదిక సమర్పించారు. అక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించవద్దని కలెక్టర్ స్పష్టం చేయడంతో ఈ నివేదికను ఆధారంగా చేసుకుని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలతను సస్పెండ్ చేస్తూ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ల శాఖ డి.ఐ.జి.పుష్పలత బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు.విచారణ అనంతరం హేమలత పై క్రిమినల్ కేసు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

నీలగిరి వార్త సెప్టెంబర25. ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాగుంట సుబ్బి రామరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ మరణవార్త తెలిసిన వెంటనే ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "థాలి భజావో" కార్యక్రమంలో మౌనం పాటించి సంతాపం తెలియజేయడం జరిగింది. అనంతరం నెల్లూరు నగరంలోని మాగుంట సుబ్బిరామరెడ్డి స్వగృహంలో పార్వ తమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమతి తుర్కపల్లి నాగలక్ష్మి , సంతనూతల పాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్ , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కైపు వెంకట కృష్ణా రెడ్డి .

ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

జహీరాబాద్ నీలగిరి వార్త 25:
భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని జహీరాబాద్ పట్టణం శాంతినగర్ లో నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ జన సంఘ్, భారతీయ జనతా పార్టీ స్థాపనకు ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ బోధించిన ఏకాత్మవాదం, అంత్యోదయ సిద్ధాంతాలు నేటికీ ఆదర్శనీయమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, జిల్లా నాయకులు ప్రొద్దుటూరు శ్రీనివాస్, శోభారాణి, మంజుల కౌలాస్, వంశీ సూర్య, కాశీనాథ్, నాగరాజు, సంతోష్, బాలు, ఫణీంద్ర, మహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలి

జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ

జహీరాబాద్ నీలగిరి వార్త 25:
భారతీయ జనతా జహీరాబాద్ అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామి ఆధ్వర్యంలో బుధవారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సాధారణ జీవనం గడిపారని ఉన్నత ఆలోచన మరియు దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి అని ఏకాద్ మాత మానవతావాదాన్ని అంత్యోదయ వాదాన్ని, రచయిత, పాత్రికేయుడు, ఆలోచనాపరుడు, తత్వవేత్త, నిజమైన జాతీయవాది మరియు మానవతావాది అని పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. అట్టడుగు ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేశారని ఆర్ఎస్ఎస్ లో పూర్తి సమయ కార్యకర్తగా పనిచేశారని భారతీయ జనతా పార్టీ పునాది పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ దయాల్ ని కుట్ర పూరితంగా హత్య చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గుప్తా, గొల్ల భాస్కర్, నాయకులు ప్రశాంత్ పాటిల్, విశ్వనాథ్ యాదవ్ ,శివరాజ్, మంజుల కౌలాస్, టేకురి వెంకట్, రాజ నరసింహ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

దంసలాపురం వరద బాధితులకు లయన్స్ చేయూత

నిత్యావసరాల వస్తువుల కిట్లు పంపిణీ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
మున్నేరు వరద ముంపు బాధితులను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ఎంతో కృషి చేస్తుంది. సంస్థ ద్వారా నిత్యావసర వస్తువులను సమకూర్చుకొని బాధితులకు పంపిణీ చేయడంలో నిత్యం ఒక అడుగు ముందుకు వేస్తుంది. సెప్టెంబర్ ఒకటవ తేదీన ఖమ్మం పట్టణంలో సంభవించిన మున్నేరు వరద ముంపు నాటి నుండి నేటి వరకు బాధితులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అండగా నిలిచింది. క్లబ్బు 320 ఈ ద్వారా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ నుండి వచ్చిన 125 బియ్యం బస్తాలతో పాటు నిత్యావసర సరుకులు కిట్లను బుధవారం 16వ డివిజన్ ధంసలాపురం ప్రాంతంలోని మున్నేరు వరద ముంపు బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి ఆర్తి గోవిందరావు, రీజినల్ చైర్మన్ డిపిసి రావు, కొంకిమల్ల విశ్వేశ్వరరావు, మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జనార్దన్ రావు, కురివెళ్ల లక్ష్మీ నారాయణ, పసుమర్తి సాంబశివరావు, దుర్గా నాగేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, మందడపు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యు పి హెచ్ సి టీకా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జ్ డాక్టర్ పోతు వినోద్ కుమార్

మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి

యుపిహెచ్ సి ఆధ్వర్యంలో నేరెడ్మేట్ అంబేద్కర్ భవన్‌లో ప్రతి బుధవారం మరియు శనివారం చిన్న పిల్లలకు టీకా ఇవ్వడం జరుగుతుంది. ఈ రోజు ఉదయం యుపి హెచ్ సి వినయకనగర్ ఇన్చార్జి డాక్టర్ పోతు వినోద్ కుమార్ అంబేద్కర్ భవన్ లో టీకా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. పిల్లలకు వేస్తున్న టీకాల గురించి అలాగే సరైన అవగాహన లేకుండా టీకాలు తీసుకోడానికి ముందుకురాని వాళ్ళ గురించి ఏం చర్యలు తీసుకుంటున్నారు అని ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి డాక్టర్ పోతు వినోద్ కుమార్ మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యాన్ని దృష్టి లో పెట్టుకొని ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఈ సేవలను నిర్వహిస్తుంది. ప్రజలు అందరు ఈ విషయాన్ని గ్రహించి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఇబ్బందులు పడకుండా ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

ఉచ్చిత బీపీ, షుగర్ నిర్ధారణ హెల్త్ క్యాంపు

జహీరాబాద్ నీలగిరి వార్త 25:
జహీరాబాద్ మహీంద్ర లాజిస్టిక్ అండ్ మ్యాగ్నో వెల్ఫర్ సంస్థ నాసిక్, జీరో ఫాటాలిటీ జోన్ ప్రాజెక్ట్ సమన్వయకర్త కె.సంతోష కుమార్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణములోని పస్తాపూర్ లోగల రోడ్డు రవాణా కార్యాలయంలో బుధవారం ఉచ్చిత బీపీ, షుగర్ నిర్ధారణ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బందికి, కార్యాలయానికి లైసెన్స్ వాహనాల రిజిస్ట్రేషన్ల కొరకు వచ్చిన వారికి మహీంద్ర లాజిస్టిక్ అండ్ మ్యాగ్నో వెల్ఫర్ సంస్థ యాజమాన్యం సౌజన్యంతో అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఉచ్చిత బీపీ, షుగర్ వ్యాధి నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహీంద్ర లాజిస్టిక్ అండ్ మ్యాగ్నో వెల్ఫర్ సంస్థ నాసిక్, జీరో ఫాటాలిటీ జోన్ ప్రాజెక్ట్ సమన్వయకర్త కె.సంతోష్ కుమార్ వాహనదారులకు రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించవలసిన ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, జాతీయ రహదారి పై ప్రయాణ నిబంధనలు, వాహన చట్టాలు, వాహన అతి వేగం, మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మ్యాగ్నో వెల్ఫర్ సంస్థ నాసిక్, మహీంద్ర లాజిస్టిక్, జీరో ఫాటాలిటీ జోన్ ప్రాజెక్ట్, సమన్వయకర్త కె. సంతోష కుమార్ తోపాటు జహీరాబాద్ ఆర్టివో అధికారి కె. వెంకటయ్య వారి కార్యాలయం సిబ్బంది మరియు పాల్గొన్నారు.

ఎంఈఓ నియామకాల పట్ల పిఆర్టియు హర్షం

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 25:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు విడుదల చేసిన మండల విద్యాధికారుల నియామకం హర్షించదగిన పరిణామం అని పిఆర్టియు టిఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యావ్యవస్థలో ఇదొక శుభ పరిణామం అని విద్యా వ్యవస్థ బాగుపడటానికి ఈ నియామకాలు ఉపకరిస్తాయని తెలిపారు.ఒక్క విద్యాధికారి 11 మండలాలకు ఇన్చార్జిలుగా నెట్టుకొస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క మండల విద్యాధికారి బాధ్యతలు అప్పజెప్పడం మంచి నిర్ణయం అని తెలియజేశారు.అదేవిధంగా జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో కూడా రెగ్యులర్ అధ్యాపకులను నియమించి డైట్ కళాశాలను కాపాడాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ రాష్ట్ర ప్రభుత్వంను కోరారు.

మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాల కౌన్సిలింగ్ ప్రక్రియ

వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 25:
మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాల కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర తెలిపారు.మెదక్ వైద్య కళాశాల తరగతులకు సంబంధించి బుధవారం నాడు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర మాట్లాడుతూ 2 వ రౌండ్ నేషనల్ పూల్ కౌన్సెలింగ్‌లో 07 మంది విద్యార్థులకు గాను 4 మంది విద్యార్థులు జిఎంసి మెదక్ లో ఇద్దరు కేరళ నుండి,ఒకరు హర్యానా,ఇంకొకరు రాజస్థాన్ నుండి రావడం జరిగింది అని అన్నారు.కళాశాలకు కావలసిన అన్ని ఫ్యాకల్టీ లను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుందన్నారు.నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరఫున సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించు కునేలాగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

బూచినెల్లి వద్ద ద్విచక్ర వాహనంపై వాగు దాటుతూ ఇద్దరు వ్యక్తులు గల్లంతు

- ఒక వ్యక్తి సేఫ్... మరొక వ్యక్తి గల్లంతు...
- గల్లంతైన వ్యక్తి కోసం పోలీసులు రెవెన్యూ సిబ్బంది గాలింపు...
- గల్లంతైన వ్యక్తి కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన షాకీర్ గా గుర్తింపు

జహీరాబాద్ నీలగిరి వార్త 25:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచినెల్లి వద్ద ద్విచక్ర వాహనంపై వాగు దాటుతూ ఇద్దరు వ్యక్తులు నీటిలో కొట్టుకుపోయారు. వరద ఉధృతికి కొట్టుకుపోతున్న ఓ వ్యక్తి చెట్ల కొమ్మలు పట్టుకొని ప్రాణాలు కాపాడుకోగా మరొకరు నీటి ప్రవాహంలో గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తులు కర్ణాటక లోని బీదర్ జిల్లా మైలూరుకు చెందిన ఇస్మాయిల్ సాబ్(55), షాకీర్(40)గా అధికారుల గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకొని గల్లంతైన వ్యక్తి కోసం పోలీసులు రెవెన్యూ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. వ్యక్తి గల్లంతయిన నారింజ వాగును జహీరాబాద్ తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో మహేందర్ రెడ్డి సందర్శించి వాగు వద్ద రాకపోకలను నిలిపివేశారు. కోహిర్, జహీరాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిస్తే నారింజ వాగు పొంగి రాకపోకలకు కష్టంగా మారుతోందని వంతెన నిర్మించాలని బూచినెల్లి వాసులు కోరుతున్నారు.

రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి

అవసరమైన ప్రతిపాదనలు పంపాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, ఏఎంసి, జనరల్ వార్డులు, వెయిటింగ్ హాల్, ఐసియూ, ఫార్మసి, మెడికల్ రూమ్ లు, ఓపి, ఫిజియోథెరపి రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో కలెక్టర్ మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాల, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు త్వరగా అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మండల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ.బి. ప్లాంట్ నిర్వహణ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అవసరాల మేరకు నూతన ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.హౌస్ కీపింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్ఐఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఓ డా. కళావతి బాయి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వం మెదక్ ఐటిఐలో ఉపాధి శిక్షణ శాఖ

ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు

మెదక్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మిగిలి ఉన్న సీట్లలో తక్షణ ప్రవేశాల దరఖాస్తు

నీలగిరి వార్త మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25

మెదక్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మిగిలి ఉన్న కాళీ సీట్లలో తక్షణ ప్రవేశాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్లైన్ అప్లికేషన్లు వెబ్సైట్లో ద్వారా ఈనెల 28 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించ బడుతుందని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు వైఫ్ సైట్ లో అన్ని రకాలతమరి ఒరిజినల్ ధ్రువపత్రాలు అప్లోడ్ చేసి ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి కళాశాలలో సంప్రదించగలరని కన్వీనర్ మెదక్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలు తెలిపారు.ఖాళీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.1) ఎలక్ట్రిషన్ 3 పోస్టులు 2) డ్రాఫ్ట్మెన్ సివిల్ 14 పోస్టులు 3) కోపాట్రేడ్ 13 పోస్టులు 4) డీజిల్ మెకానికల్ 1 పోస్టు ఖాళీగా ఉందని మెదక్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

28న 850 ఖాళీల భర్తీకై జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి

ఖమ్మం, నీలగిరి వార్త సెప్టెంబర్ 25:
ఖమ్మం, కొత్తగూడెం, నేలకొండపల్లి, హైదరాబాద్ లలో ఉన్న వివిధ కంపెనీలలో ఉన్న 850 ఖాళీ ఉద్యోగాల భర్తీకి గాను ఈ నెల 28న ఉదయం 10.00 గంటల నుండి స్థానిక ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ, అపోలో హెల్త్ కేర్, మెడ్ ప్లస్ ఫార్మసీ, హెటరో ల్యాబ్స్ లిమిటెడ్, మధుకాన్ షుగర్ అండ్ పవర్ లిమిటెడ్, సత్య మైక్రో క్యాపిటల్ లిమిటెడ్, ముత్తూట్ మనీ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ పే, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, టోపికో ఇన్సూరెన్స్ బ్రోకింగ్ (భారత్ హ్యుందాయ్), ఫ్యూచర్ ఐటి సొల్యూషన్స్, స్కినీడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ నిప్పో లైఫ్ ఇన్సూరెన్స్ ఫర్ ఉమెన్స్, ఫ్లిప్ కార్ట్, వికేర్, టీం లీజ్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని, జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9063858341 నందు సంప్రదించాలని ఉపాధికల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆప్యాయతగా పలకరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

షాద్ నగర్ నీలగిరి వార్త

షాద్ నగర్ నియోజకవర్గంలోని చటాన్ పల్లి చెందిన మహేష్ మాల పుట్టినరోజు సందర్భంగా ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగ ర్జున్ట నవీన్ రెడ్డి టిఆర్ఎస్ యువ నాయకులు మహేష్ పుట్టినరోజు సందర్భంగా నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, ఎల్లవేళలా ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆశీర్వదించారు..ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

టి ఎస్ యు టి ఎఫ్ మండల అధ్యక్షులు గౌరారం గోపాల్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
బొమ్మరాస్పేట నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన నేనావత్ హరిలాల్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన టి ఎస్ యు టి ఎఫ్ మండల కమిటీ నాయకులు.ఈ సందర్భంగా అధ్యక్షులు గౌరారం గోపాల్ మాట్లాడుతూ మండలంలో అపరిస్కృతంగా అనేక సమస్యలు నెలకొన్నాయని తెలియజేస్తూ, సంఘపక్షాన వారికిన వినతి పత్రం అందజేసి పలు సమస్యలను ప్రస్తావించారు. మండలంలోని అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన రైస్ ను పాఠశాల పాయింట్ కు అందించాలిని. విద్యార్థులకు ఏకరూప రెండవ జత దుస్తులు నేటికీ అందించకపోవడం అధికారుల నిర్లక్ష్యం తగదు అన్నారు. పాఠశాలలో హెచ్ఎం బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరికీ హెచ్ఎం ఎలవెన్స్ అందించాలిని. ప్రతి నెలలో హెచ్ఎం సమావేశాన్ని నిర్వహించి ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపాలని, గత పార్లమెంట్ ఎలక్షన్లలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరికీ ప్రోస్టింగ్స్ ద్వారా సంపాదిత సెలవులు మంజూరు చేయాలని 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలు నేటికీ పరిష్కారం కాకపోవడంతో అసహనాన్ని వ్యక్తం చేశారు. పై సమస్యలని త్వరితగతిన పరిష్కరించి ఉపాధ్యాయులకు పాఠశాలల సమస్యల పరిష్కారానికి తోడ్పాటునందించాలని వారు సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి నడిమింటి మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్ మండల కార్యదర్శిలు అలీముద్దీన్ గుంజ వెంకటయ్య శివరాజ్ రమేష్ ఆనంద్ ప్రశాంత్ మహిళా ఉపాధ్యాయులు శోభారాణి స్రవంతి సిఆర్పిలు సోమ్లాల వేణుగోపాల్ ఎమ్మార్సీ సిబ్బంది ఖలీల్ గౌస్ తదితరులు ఉన్నారు.

బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర పోస్టర్‌ని ఆవిష్కరించిన ఉప్పల

ఎల్బీనగర్ నీలగిరి వార్త(సెప్టెంబరు 25):
హైదరాబాద్ నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త తన క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర పోస్టర్ ని బుధవారం ఆవిష్కరించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 100 రోజుల పాటు 1000 కిలో మీటర్ల మేర గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన ప్రతిష్ట న్ ఆధ్వర్యంలో పాదయాత్ర సాగుతుందని ఆయన తెలి పారు.జోగులాంబ దేవాలయం ఆలంపూర్ నుండి ఉమా మహేశ్వర దేవాలయం అచ్చంపేట వరకు కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ పాదయాత్రలో అందరూ పాల్గొనాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బడే సబ్ ,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సన్మానం

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 25):
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బుధవారం గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీరు ప్రకాష్ గౌడ్ .

నైపుణ్య అభివృద్ధికి డ్యూటీ మీట్‌ల నిర్వహణ: జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి

పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు, జోనల్ స్థాయికి ఎంపిక

వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి , ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి ఆధ్వర్యం లో జిల్లా పోలీస్ కార్యలయం లో జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డ్యూటీ మీట్ నందు ముఖ్యంగా నేర పరిశోధన, నేర స్థల పరిశోధన, విఐపి మూమెంట్, యాంటీ సబటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్ యొక్క పనితనం, ఫింగర్ ప్రింట్ పై పరిశోధన, బాంబు డిస్పోజల్ టీం యొక్క విధులు, కంప్యూటర్ పై నైపుణ్యం, నేరా స్థలం నందు ఫోటోగ్రఫీ, అవాంఛనీయ సంఘటనలో సంభవించినప్పుడు వీడియోగ్రఫీ చేయు విధానం లాంటి అంశాలలో రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పంపించడం జరుగుతుంది. కొన్ని అంశాలు ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి వారికి, మరికొన్ని అంశాలు ఏఎస్ఐ నుండి కానిస్టేబుల్ వరకు పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి సందేహాలు ఉన్న ఉన్నతాధికారులు అనుభవం ఉన్న అధికారుల ద్వారా నివృత్తి అవుతాయని తెలిపారు. కొన్ని మౌకిక పరీక్షలకు డాక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.
ఇట్టి కార్యక్రమం లో జిల్లా డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య ,ఏఆర్ డిఎస్‌పి వీరేష్ , డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ,డాక్టర్ నిఖిల్ ,జిల్లాలోని ఇన్స్పెక్టర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు,ఎస్ఐ ,ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు

జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఇందిర మహిళ శక్తి స్కీమ్ లో భాగంగా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి శేరిలింగం పల్లి జోన్ లో ఉన్నటువంటి ప్రధాన కూడల(జంక్షన్స్) దగ్గర అలాగే పార్క్స్ లో కూడా క్యాంటీన్స్ ఏర్పాటు చేయాలని లింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పాలసీ పేరుతో మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పిం చడం కోసం అడిషనల్ కమీషనర్ (అర్బన్ కమ్యూనిటీ డెవ లప్మెంట్) జి హెచ్ ఎం సి వారితో , జోనల్ లో అని సర్కిల్ల ప్రాజెక్టు అధికారులతో కలిసి జడ్సీ ఉపేందర్‌రెడ్డి మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదీకరులకు పలు సూ చనలు చేసారు. ఆయన వెంట మీటింగ్ లొ, అడిషనల్ కమీషనర్ చంద్రకాంత్ రెడ్డి, ఆల్ ప్రాజెక్టు అధికారులు, డీసీ యూసఫ్ గూడ, జకీయ సుల్తానా, డిసి శేర్లింగంపల్లి సర్కిల్ ముకుంద రెడ్డి, ఫైనాన్షియల్ అడ్వైజర్ సుధాకర్ , ఎగ్జామి నర్ ఆఫ్ అకౌంట్స్ విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ సర్కిల్ 19 యూసఫ్ గూడా సాల్మన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇండోర్ మేయర్ మునిసిపల్ కమిషనర్‌తో భేటీ అయిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గ్రేటర్ హైదరాబాద్ నగరాభివృద్ధి లక్ష్యాలను పురస్కరిం చుకుని, మధ్య ప్రదేశ్ రాష్ట్రం లోని ఇండోర్ నగరానికి వెళ్లిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గం గాధర్ రెడ్డి ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, మరియు ఇతర ఉన్నత అధికారులతో సమావేశం పాల్గొన్నారు .ఈ సమావేశంలో ఇండోర్ నగరంలో అమలు అవుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం నిర్వహణ, పట్టణాభివృద్ధి అంశాలను ప్రాథమికంగా పరిశీలించారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఇండోర్‌లో అమలవుతున్న అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమలు చేయడానికి ప్రతిపా దనలు సిద్ధం చేయనున్నాం అన్ని అన్నారు. ప్రత్యేకంగా, పట్టనాభివృద్ధి, పరిశుభ్రత, రహదారి నిర్వహణలో ఇండోర్ నగరం చూపిన విజయం చాలా అవసరం అని తెలి పారు. అంతేకాకుండా ఇండోర్‌లో వినియోగిస్తున్న పర్యావరణ స్నేహపూర్వక పద్ధతులు ప్రభుత్వ కార్యక్రమాలను గమ నించి, వాటిని ప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమా ణాలను మెరుగుపరచడం ముఖ్యమని నేను భావిస్తున్నాను అని స్పష్టం చేశారు.ఈ విధానాలు పరిశుభ్రత, పునరుత్పత్తి చేయగల శక్తి వనరులు, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, పచ్చదనంతో కూడిన ప్రదేశాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలను ప్రాధాన్యత ఇస్తాయి, ఇవి పర్యావరణానికి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ, సాంస్కృతిక మరియు వారసత్వ పరిరక్షణ, ఇతర పౌర సేవలు, పర్యావరణ పరి రక్షణ కార్యక్రమాలు ప్రాధాన్యంగా చేపట్టబడతాయి.ఈ కార్యక్రమాలలో ఆరోగ్యం మరియు పరిశుభ్రతను మెరుగు పరచడంలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం" అని ఆయన చేర్చారు. ఈ కార్యక్రమం లో ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్,ఇతర ఉన్నత అధికారులు,గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సంఘసంస్కర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

హైదర్ నగర్, లింగంపల్లి డివిజన్లో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

రాంనరేష్ నగర్,తారా నగర్ లింగంపల్లి లో అధ్యక్షులు నవీన్ గౌడ్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ ఆధ్వర్యంలో ప్ర ముఖ రాజనీతజ్ఞుడు, మానవతావాది పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల విసి నివాళులర్పించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది.
ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో మందికి మార్గదర్శకుడు, కడు పేదరికంలో పుట్టి ఆత్మ విశ్వాసంతో అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి, తన ఆశయం కోసం, దేశం కోసం సర్వస్వం అర్పించిన వ్యక్తి దీన్ దయ ఉపాధ్యాయుని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని కార్యకర్తలకు ,నాయకులకు సూచిస్తూ , ప్రతి బూత్‌లో 300లకు తగ్గకుండా సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని చేపట్టాలని తెలుపుతూ , శేరిలింగంపల్లి నియోజక వర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ అత్యధికంగా నమోదు చేయించి ముందంజలో ఉండాలని నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, మహిపాల్ రెడ్డి,బుచ్చి రెడ్డి,రామ్ రెడ్డి, వీరాచారి, సునీల్ రెడ్డి, కృష్ణం రాజు,రమేష్, వెంకట్,మల్లికార్జున్ రెడ్డి, శాంతి భూషణ్ రెడ్డి,మల్లేష్, శేషయ్య, నాగిరెడ్డి, బాలకృష్ణ, కృష్ణ, శ్రీను, అంబదాస్,భద్రి,సాయి,బాలాజీ,శ్రీను, రాజేష్, హరి, మహేష్, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

మా భూమి మాకు కావాలి మాపై దయవుంచి ఇప్పించండి

సర్వే నంబర్ 159/ఆ లోని 2 ఎకరాల 3 గుంటలు

మోమిన్ పేట్ మండలం దుర్గంచెరువు గ్రామ పరిధిలోనిది

బాధితురాలు వొంగేటి రాంరెడ్డి భార్య . అనంతమ్మ

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి మోమిన్ పేట్
సర్వే నంబర్ 159/ఆ లో 4 ఎకరాల 5 గుంటల భూమి ఉమ్మడి ఆస్థి మా మామ వొంగేటి కమాల్ రెడ్డి పేరుపై పట్టా గతంలో ఉండేదని బాధితురాలు వొంగేటి అనంతమ్మ అన్నారు. బుధవారం వొంగేటి అనంతమ్మ మీడియాతో మా ట్లాడుతూ సర్వే నంబర్ 159/ఆ లో గల 4.05 ఎకరాలలోని ఉమ్మడి భూమి ఆస్థిలో గల 2 ఎకరాల 3 గుంటల భూమిని మా బావ వీరారెడ్డికి పాలు కింద వచ్చిందని ఆమె తెలిపారు. అవసరాల నిమిత్తం వీరారెడ్డి తన వాటాకు వచ్చిన భూమిని అమ్మజూపితే...కొనుగోలుదారుడు మీ తమ్ముడు అయిన రాంరెడ్డి భూమి పక్కన నా భూమి ఉండడంతో మీ తమ్ముని భూమిని ఇస్తే కొంటానని కొనుగోలుదారుడు షరతు విధిం చడంతో నా భర్త రాంరెడ్డికి తన వాటాగా వచ్చిన భూమిని మా బావ వీరారెడ్డి అమ్ముకున్నాడని ఆమె తెలిపారు. మా బావ వీరారెడ్డి నా భర్త పేరు మీద ఉన్న భూమిని కొను గోలుదారునికి అమ్మాడన్నారు. మా బావ వీరారెడ్డి పేరు మీద ఉన్న భూమిని నా భర్త అయిన రాంరెడ్డి పేరు మీద పట్టా చేశాడని వొంగేటి అనంతమ్మ తెలిపారు. తదనంతరం ధరణి పోర్టల్ రావడంతో ఆన్లైన్లో అట్టి భూమి నా భర్త రాంరెడ్డి పేరుమీద రాకుండా, మా బావ వీరారెడ్డి పేరుపై వచ్చిందని ఆమె చెప్పారు. నా భర్త రాంరెడ్డికి రావలసిన భూమి 2.02 ఎకరాల భూమిని వీరారెడ్డికి తన వాటాగా వచ్చిన భూమి 2.03 ఎకరాల భూమిని తన తండ్రి జీవించినప్పుడే అమ్ముకున్నాడని వొంగేటి అనంతమ్మ ఆరోపించారు. ధరణి పోర్టల్ లో మా బావ వీరారెడ్డి పేరు మీద ఆన్లైన్ లో రావడంతో అట్టి భూమిని వొంగేటి విశాలాక్షి పేరు మీద మార్చుకుని ఇతరులకు అమ్ముకున్నదని వొంగేటి అనంతమ్మ అన్నారు. రెవెన్యూ అధికారులు, జిల్లా సంబంధిత అధికారులు స్పందించి నా వాటాకు రావల్సిన 2 ఎకరాల 2 గుంటల భూమిని మా గ్రామంలో విచారణ జరిపి నాకు ఇప్పించాలని ఆమె వేడుకున్నారు.

ఘనంగా పండిట్ దీన్ దయాల్ 108వ జయంతి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
హఫీజ్ పేట్ , ఆల్విన్ కాలనిలో ఏకాత్మ మానవతావాదాన్ని ప్రవచించి, అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీకి పటిష్ట పునాదులు వేసిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది,
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపి మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆళ్ళ వరప్రసాద్ , బీజేపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ , మియాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ , బీజేపి నాయకులు విజయ్ కుమార్ , దేవిడ్ ఇతరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారుల సన్మాన సదస్సుకు పెద్ద ఎత్తున తరలి రావాలి

ఉద్యమ ఫోరం అధ్యక్షులు నవాబుపేట్ మండల అధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం
తెలంగాణ రాష్ట్ర చైర్మన్. డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలల మహేశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో జరుగుతున్న తెలం గాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన సభను తెలుసన్మానముకు విచ్చేయుచున్న ఉద్యమకారులకు ధన్యవాదాలు 27వ తేదీ శు క్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం ఐదు గం టల వరకు హరిహర కళాభవన్‌లో జరిగే ఉద్యమకారుల సన్మాన సదస్సుకు పెద్ద ఎత్తున తలిన రావాలని ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్ పిలుపునిచ్చారు కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రార్థనలో సికింద్రాబాద్లో ఉద్యమకారుల సన్మాన సదస్సుకు తరలు వచ్చి విజయవంతం చేయవలసిందిగా ఆశిస్తున్నామని శివప్రసాద్ పేర్కొన్నారు.

హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేస్తున్న ఎంపీ చామల

హైదరాబాద్ నీలగిరి వార్త (సెప్టెంబరు 25):
హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,గుర్గావ్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీగా బాధ్యతలను నిర్వహిస్తూ,గుర్గావ్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి బాద్షా పూర్ అసెంబ్లీ నియోజకవర్గ బూతు స్థాయి కార్యకర్తల సమా వేశంలో పాల్గొన్ని, ఎన్నికల ప్రచారం పోలింగ్ రోజు అనుసరిం చాల్సిన వ్యూహాలపై బూత్‌స్థాయికార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను విమర్శించే స్థాయి నీది కాదు

మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ను వికారాబాద్లో తిరుగనివ్వం

ఎక్కడపడితే అక్కడ అడ్డుకుంటాం

వికారాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి లేదు

మర్పల్లిలో ఇద్దరు ముగ్గురు చెంచాలు ఉండి కులాల వారిగా గొడుగులు పెడుతున్నారు జాగ్రత్త

మళ్లీ ఒక్కసారి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ బిడ్డ

వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై విచ్చకుపడ్డ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
మర్పల్లిలో మంగళవారం నాడు జరిగిన గొడవలో కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి అభ్యంతరం లేదని అదే విషయమై కాంగ్రెస్ నాయకులు ఎవరి పట్ల ఎలాంటి ఉద్దేశపురమైన ఆరో పణలు చేయకుండా ఉంటే. మర్పల్లి మండలబి ఆర్ ఎస్ మం డల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్ అతని అనుచరులు కాంగ్రెస్ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ శాసన సభాపతి అయినటువంటి గడ్డం ప్రసాద్ కుమార్ పై లేనిపోని ఆరోపణలు చేయడంపై కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరం పేర్కొన్నారు.
కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవప్రదమైన హోదాలో ఉన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్, ఇంకొక సారి స్పీకర్‌ను ఉద్దేశించి తప్పుడు వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.
రాజీవ్ గృహకల్ప కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమారును విమర్శించే స్థాయి నీది కాదు నువ్వెంత నీ బతుకెంత అని ప్రియవరంగా విమర్శించిన కౌన్సిలర్ మురళి నువ్వు ప్రభుత్వంలో ఉన్నప్పుడు గృహకల్ప కు ఎన్ని నిధులు ఇచ్చావు అభివృద్ధి చేయడానికి ప్రతి విషయంలో నన్ను అడ్డుకొని నన్ను చాలా ఇబ్బందుల గురి చేసిన వ్యక్తిని ఇవ్వని మురళి విమర్శించారు ఎవరిపైన ఎలాంటి కేసులు పెట్టాలని చెప్పిన నువ్వు ఎన్ని కేసులు

పెట్టిన రుజువు చేయించి చూయిస్తానని ఆయన ఘాటుగా విమర్శిం చారు. ఇప్పటివరకు పోనీలే అని ఊరుకున్నాము ఇప్పటినుంచి నీవు చేసిన ప్రతి కబ్జాలను దౌర్జన్యాలను బయట పెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పని చేస్తారని హెచ్చరించారు.
మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా పని చేస్తున్న ప్పుడు నన్ను ఎన్ని విధాలుగా ఇబ్బందుల గురిచేసావో అది తెలుసుకోవాలని నీ విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆమె పేర్కొన్నారు . ఈ మీడియా సమావేశంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ ,మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, మల్లేశం , కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏసన్న , కౌన్సిలర్ చందర్ నాయక్ , బి బ్లాక్ అధ్యక్షులు అనంతరెడ్డి , కాల్ కూడా నర్సింలు , పెండ్యాల అనంతయ్య , సురేష్ వేరే కార్ సురేష్ని , డిసిసి జనరల్ సెక్రెటరీ మల్లపల్లి ఈ వెంకటయ్య ,కొత్తగాడి సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్ , మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరం, కౌన్సిలర్ మురళి , చాపల శ్రీనివాస్ , పులమది శివయ్య, ముదిరాజ్ ,వికారాబాద్, మర్పల్లి మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రాథమిక పాఠశాలలకు తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులు ఇవ్వాలి

ఎస్ జి టి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు

దేవరకొండ నీలగిరి వార్త

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం కాంప్లెక్స్ సమావేశం విరామ సమయంలో ఎస్ జి టి ఫోరం టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు ఆధ్వర్యంలో జీవో నెంబర్.25 ప్రకారం ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులు సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాల కు తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులు ఉండాలనీ, ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ఎంఎన్ఓ,ఎంఈఓ లుగా సీనియర్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం లకే ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాలలకు సబ్జెక్టు లు వారిగా టిఎల్ఎం మెటీరియల్స్ ఉపాధ్యాయులకు టిఎల్ఎం గ్రాంట్ ఇవ్వాలని ప్లకార్డులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘాలకు అతీతంగా మండలం లో ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ జి టి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు రఘువర్ధన్ రావు, శ్రీదర్ రెడ్డి, రాము, వెంకటేశ్వర్లు, నాగారాజు, స్వరూప, హైమవతి, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్స్ కన్వర్షన్ చేసే వరకు జేఎల్ఎం సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ నిలిపివేయాలి

జేఎసి కో కన్వీనర్చింతా ఎల్లయ్య

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట పట్టణంలోని శాంతినగర్ సబ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో టివిఎసి జెఎసి కో కన్వీనర్ చింతా ఎల్లయ్య మాట్లాడుతూ ఆర్టిజన్స్ కన్వర్షన్ చేసే వరకు జేఎల్ఎం,సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్ పేరుతో కాలయాపన చేస్తూ కాలం గడుపుకుంటూ వచ్చిం దని, ఈ ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను పక్కకు పెట్టి జేఎల్ఎం సబ్ ఇంజనీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించడం సబబు కాదని అన్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ అన్యాయం జరుగుతుందని అన్నారు.కావున ఆర్టిజన్ కార్మికులందరికి ముందు కన్వర్షన్ చేసి ఆ తర్వాతే జేఎల్ఎం, సబ్ ఇంజనీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభు త్వాన్నికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై టీవీఏసి జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబరు నెల 26వ తారీకు న లంచ్ టైం లో కార్పొరేట్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆర్టిజన్స్ అందరు కలిసి విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి కో కన్వీనర్ చింత ఎల్లయ్య, మల్లయ్య, పవన్ కుమార్, సోమయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

డి మార్ట్‌లో ఆకస్మికంగా తనిఖీలు

కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ సీజ్

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట పట్టణంలో బుధవారం డి మార్ట్ ని వి.జ్యోతిర్మయి,జోనల్ ఫుడ్ కంట్రోలర్,సూర్యాపేట జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆర్ కిరణ్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు అనుమానిత ఆహార పదార్థాల షాంపిల్స్ లను సేకరించి ప్రయోగశాలకు పంపిస్తామని తెలిపారు.అక్కడ లూస్ గా అమ్ముతున్న టీ పౌడర్ ని కల్తీ ఉన్నట్లు అనుమానించి శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు. ప్రయోగశాల నివేదికల ఆధారంగా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఆహార పదార్థాలలో రంగులు హానికరమైన కెమికల్స్ ని ఉపయోగించరాదని యాజమాన్యంను హెచ్చరించారు. అలాగే వివిధ వ్యాపారులకు లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రతి ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సూచించారు. నాణ్యతలేని,శుభ్రత పాటించని పలు దుకాణాల వారికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్ట ప్రకారం షెడ్యూల్ 4 కింద చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫస్టై ప్రకారం పలు నోటీసులు జారీ చేసారు. తర్వాత కల్తీగా అనుమానించి సుమారు 20 కేజీల టీ పౌడర్ ని సీజ్ చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్,25:

బోధన మెరుగుపరచుకొనుటకు కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావు వెల్లడించారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లిలో కొనసాగుతున్న కాంప్లెక్స్ సమావేశానికి హాజరై ప్రసంగించారు.తెలుగు బోధనలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమావేశంలో ఉపాధ్యాయులు నూతన బోధన విధానాలు అలవర్చుకోవాలని, తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్పీలు బి.దామోదరచారి, కృష్ణారెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అజ్మాపురంలో మెగా ఉచిత వైద్య శిబిరం

350 మందికి ఉచితంగా పరీక్షలు మందులు పంపిణీ

సొంత గ్రామాల రుణం తీర్చుకోవాలి

విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

అజ్మాపురంలో ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతం

గ్రామీణ ప్రాంత ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి

పుట్టిన ఊరి కోసం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సామాజిక సేవా కార్యక్రమాలు

దేవరకొండ నీలగిరి వార్త

ఆరోగ్య గ్రామాల పరిరక్షణమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశ మని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్య నారాయణ అన్నారు. యశోద హాస్పిటల్ మలక్పేట హైద రాబాద్ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు వస్కుల ముత్యాలు జ్ఞాపకార్థంతో మనవరాలు ధృతి మహీషి జన్మదినం సందర్భంగా వస్కుల రోహినమ్మ ఆర్థిక సహాయంతో పీఏ పల్లి మండలంలోని అజ్మాపురం గ్రామంలో యశోద ఆసు పత్రి వైద్య బృందంచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 250 మంది ఉచితంగా గుండె కంటి ఆర్తో లాంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులు అందజేశామని తెలిపారు. పల్లెల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం

కోసం లయన్స్ క్లబ్ ముందుకు వస్తుందని తెలిపారు. గ్రా మీణ ప్రాంతాలలో ఖరీదైన వైద్యం అందించి వారికి బాసటగా నిలవడమే ముఖ్య ఉద్దేశమని లయన్స్ క్లబ్ నియో జకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే అనేక మెగా ఉచిత వైద్య శిబి రాల నిర్వహించిందని భవిష్యత్తులో సైతం అనేక కార్యక్ర మాలు గ్రామీణ ప్రాంత ప్రజలు లైన్స్ క్లబ్ యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్, కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య, కుంచకూరి లక్ష్మణ్, గుద్దేటి జంగయ్య, గాజుల రాజేష్, లకుమారపు మల్లయ్య , తిప్పర్తి,రుక్మారెడ్డి, వనం శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు ఆదిరాల నగేష్, ఇరగదిండ్ల రామకృష్ణ, వస్కుల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

పార్టీలోకి ఆహ్వానించి కండువ కప్పిన జాలే నరసింహారెడ్డి

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలి

స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

పీసీసీ సభ్యులు చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి

దేవరకొండ చందంపేట నీలగిరి వార్త

స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేయాలని పిసిసి సభ్యులు చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి అన్నారు.చందంపేట మండలంలోని చిత్రి యాల గ్రామ పంచాయతీలో పలు పార్టీలకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు చిత్రియాల పిఎసిఎస్ చైర్మన్ అనంతరం

నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ ఎంపీ ఎన్నికల్లో ఏ విధంగా మన అభ్యర్థులను నేనావత్ బాలునాయక్ కుం దూరు రఘువీర్ రెడ్డి ను భారీ మ్జెరిటీతో గెలిపించారో రాబోయే పంచాయతీ మండల పరిషత్ ఎన్నికల్లో మన అభ్యర్థులను అదేవిధంగా గెలిపించాలని కోరారు పార్టీలో చేరినవారు అప్పల వెంకటేష్ పంబల సత్యనారి గుండె అంకులయ్య నల్లబోతు ముత్తయ్య అంజి బోడయ్య నలగంటి చిన వెంకటయ్య దూళ్ల పెద బాలయ్య మైనం వెంకటయ్య గుండె శివ తదితరులు చేరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య కాంగ్రెస్ నాయకులు బందేల తిరుపతయ్య కాకునూరి అంకులు బాలగోని నిరంజన్ సుగూరి రవి సుగూరి వెంకటయ్య బోయపల్లి వెంకటయ్య నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు ఘనంగా చేయాలి

నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రానున్న బతుకమ్మ దసరా పండగ ఉత్సవాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశించారు బుధ వారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వలన గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసా గుతుందని రానున్న దసరా బతకమ్మ దీపావళి పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు ఇన్చార్జిలు ప్రభుత్వం తరఫున చూడాలని పేర్కొన్నారు గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలి

గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు ఇన్చార్జిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ప్రతి వీధులలో ప్రధాన కూడళ్లలో వీధిలైట్ల వెలిగేల చూడాలని పేర్కొన్నారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లతో గ్రామ కార్యదర్శులతో గ్రామాలలో ఏఏ సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు చేపడుతున్న పనులు శానిటేషన్ విద్యుత్ దీపాలు ఇంటి నిర్మాణ పర్మిషన్ లు,పెండింగ్ పనుల వివరాలపై ఆరా తీశారు ప్రతీ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు పేర్లు ఫోన్ నెంబర్ లు తో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని రానున్న బతుకమ్మ దసరా పండగ నాటికి గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చూడాలని పేర్కొన్నారు కార్యక్రమంలో ఇంచార్జీ డీపీఓ శేషాద్రి డీఎల్పీఓ గీత ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను గెలిపించిన శ్రీలంక ప్రజలకు జేజేలు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 25:

శ్రీలంకలో కమ్యూనిస్టులకు మెజార్టీ చేకూర్చి అధికారంలోకి తీసు కువచ్చిన శ్రీలంక ప్రజలకు జేజేలు అని సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం గట్టుపల్ మండలం వెల్మకన్నెలో ఏర్పాటుచేసిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రతుకుల్లో మార్పు వస్తుందని గొప్ప ఆశ భావంతో మార్పిస్టు నాయకుడైన అనురకుమార దిశన్నాయకే గెలిపించారని, శ్రీలంకలోప్రజల తీర్పు చాలా సంతోషకర మన్నారు. మనదేశంలోబిజెపి అనుసరిస్తున్నవిధానాల ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలపెరిగిప్రజలకు మోయలేని భారంగా తయారైందన్నారు.నిరుద్యోగం ఎన్నడూ లేనివిధంగా9.2 శాతానికి పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న పెద్ద నోట్ల రద్దు కార ణంగా ప్రజలకు మరిన్ని కష్టాలు తీసుకువచ్చిందన్నారు. జమిలి ఎన్నికల విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. ఒకే దేశం ఓకే ఎన్నిక తీసుకురావడం వల్ల దేశంలో ఐక్యతకు ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగి అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,చాపల మారయ్య,ధనుంజయ గౌడ్,సుధాకర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చండూరు గాంధీజీ స్కూల్లో 'స్వచ్ఛ సర్వేక్షన్

గాంధీజీ లో పర్యావరణం పరిశుభ్రత పై అవగాహన సదస్సు

చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 25:

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఉదయం చండూరు మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో రాబోయే గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెం బరు17 నుండి అక్టోబర్2 వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "స్వచ్ఛ సర్వేక్షన్ -2024" లో భాగంగా నిర్వహిం చిన "స్వచ్ఛ తెలంగాణ-స్వచ్ఛ చండూరు" కార్యక్రమంలో విద్యార్థు లకు 'పర్యావరణం పరిశుభ్రత' పై అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విద్యా ర్థుల చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్హెచ్ఎస్ "స్వచ్ఛతా హి సేవా" అక్షర ఆకారంలో విద్యార్థుల ప్రదర్శించిన మానవహారం చూడ ముచ్చటగా ఉన్నది. ఈ కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అందరూ మంచి అలవాట్లు నేర్చుకోవాలనీ, పర్యా వరణాన్ని పరిరక్షించాలనీ,మన చుట్టుప్రక్కల వారికి కూడా స్వచ్ఛత పైన అవగాహన కల్పించాలని తెలియజేశారు.మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, వివిధ రోగాలకు దూరంగా ఉండవచ్చని అయన సూచించారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ యం.అర విందు రెడ్డి, వార్డు అధికారులు పూర్ణ చంద్రరావు,బిక్షం,బిల్ కలెక్టర్ మహేష్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, కందుల కృష్ణయ్య,పులిపాటి రాధిక, విజయకుమారి, చంద్రశేఖర్, గణేష్, యాదయ్య, యాదగిరి మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు బాలు

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు పద్మశ్రీ పండితారా ధ్యుల బాల సుబ్రమణ్యం అని సుధాకర్ పీవిసి అధినేత మీలా మహదేవ్, మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్ది రెడ్డి గణేష్ అన్నారు.బుదవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ లో బాలసుబ్రమణ్యం 4 వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వ హించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు నేడు ఆయన వర్ధంతి జరుపుకుంటు న్నారని తెలిపారు. 19 భాషల్లో 50 వేల పాటలు పాడి 3 తరాలకు ఆయన తన గాత్రాన్ని అందించారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న మహానేత ఆయనని కొనియాడారు. ఎస్పీ బాలసుబ్రమణ్యానికి సూర్యాపేట సుధా బ్యాంకుకు సుధాకర్ పివిసికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో ప్రారంభమై అర్ధరాత్రి మీ గుడిలోనూ ఏ వీధిలోను ఓ లాలి పాట తోనే ఆయన ప్రస్థానం ఉందన్నారు. మానవ జీవన స్రవంతి లో ఆయన పాట ఒక భాగము అని అన్నారు. అలాంటి మహాను భావుని స్మరించుకోవడం సంగీత అభిమానులకు బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, . పొనుగోటి నిర్మల, ఇరిగి కోటేశ్వరి, గెల్లి అంజన్ ప్రసాద్, గుండా రమేష్, మహంకాళీ సోమయ్య, కర్నాటి కృష్ణ,చారి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులుగా కనకం

సత్వర ఇండ్ల స్థలాల సాధనకు కృషి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
స్థంభాద్రి జర్నలిస్టు మ్యూచువలీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మంకు అధ్యక్షులుగా కనకం సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ ఆవిర్భావం నుంచి అధ్యక్షులుగా కొనసాగిన ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాతో ఈ ఎన్నిక అనివార్యమైంది. బుధవారం స్థానిక మంచికంటి భవనంలో టియుడబ్ల్యూజె (ఐజేయు), టియుడబ్ల్యూజె (టిజెఎఫ్), టియుడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఇండ్ల స్థలాల సాధనకు సంబంధించి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించారు. అనంతరం జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ డైరెక్టర్లు సమావేశమై నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవడంతో పాటు పలు తీర్మానాలు చేయడం జరిగింది. తొలుత సంఘం ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశమై ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాను సభ్యుల చర్చల అనంతరం ఆమోదించడం జరిగింది. నూతన అధ్యక్షులుగా కనకం సైదులు పేరును ఏనుగు వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా వై. సాంబశివరావు బలపరిచారు. పోటీ లేకపోవడంతో అధ్యక్షునిగా కనకం సైదులు ఎన్నికైనట్లు ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు ప్రకటించారు. అనంతరం కనకం సైదులు అధ్యక్షతన సొసైటీ డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈసమావేశంలో తొలి తీర్మానాన్ని మైసా పాపారావు ప్రవేశపెట్టారు. సంఘ సభ్యత్వాన్ని పెంపుదల చేయాలని వీలైనంత త్వరలో అర్హత కలిగిన సభ్యులందరికి సభ్యత్వం ఇవ్వడంతో పాటు అన్ని సంఘాలను కలుపుకుని ఇండ్ల స్థలాల సాధనను మరింత వేగవంతం చేయాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా అమోదించారు. అధ్యక్షులు కనకం సైదులు సొసైటీకి ఇప్పటి వరకు ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేసిన వారు రాజీనామా చేసి తిరిగి నూతనంగా ఎన్నిక జరపాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. జర్నలిస్టు యూనియన్ల సహకారం కూడా తీసుకోవాలని మూడు సంఘాల నుంచి ఒక్కొక్కరి చొప్పున సలహా మండలిగా ఏర్పాటు చేసుకోవాలని సమావేశం నిర్ణయించింది. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో నిరంతరం సంబంధాలు నిర్వహిస్తూ ఏలైనంత త్వరగా స్థలాలను రాబట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు బత్తుల వాసు, అలస్యం అప్పారావు పాల్గొన్నారు. వాసు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
నాగిరెడ్డిపేట్ హెడ్ క్వార్టర్ లో కార్యకర్తల సమావేశం చేయడం జరిగింది ప్రతి ఇంటి ఇంటికి ఆరు గ్యారెంటీల స్కీములు గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియపరచడమే మన లక్ష్యంగా మన ముందుకు వెళ్లాలని కోరడం జరిగింది నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణరావు టాగూర్ గారి ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి రామచందర్ రెడ్డి గంగారెడ్డి మైనార్టీ అధ్యక్షులు హిమాం మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ మరియు నాగిరెడ్డిపేట్ మండల్ యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కిష్టయ్య ఎల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి ఏఎంసీ చైర్మన్ వెంకటరమణారెడ్డి ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ అధ్యక్షుడుకుడుముల సత్యం నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డిపేట గ్రామ కమిటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీవధాన్ హై స్కూల్లో జరిగిన వంటి సంఘటన గురించి ఆరేళ్ల పసిపాపపై జరిగిన వంటి అగాధ్యానికి ఖండిస్తూ ఈరోజు ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఆర్.డి.ఓ కార్యాలయంలో ఎంఐఎం పార్టీ మరియు ఎం.ఎస్.పీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్.డి.ఓ మన్నే ప్రభాకర్‌ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానిలో పసి పాపపై అగాధ్యానికి పాల్పడిన నాగరాజుని నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని బాధితురాలిని న్యాయం చేయాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని నష్టపరిహారం 25 లక్షల రూపాయలు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని కుటుంబంలో ఒకరిని ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది మరి ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆడపిల్లల కోసం మహిళా పి ఈ టి నియమించాలని మరియు ప్రతి పాఠశాల పైన షీ టీం నిఘ ఉంచాలని ప్రతి నెల అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరడం జరిగింది .కంతి పద్మారావు మాదిగ కామారెడ్డి జిల్లా ఎంఎస్పి పార్టీ ఇంచార్జ్, ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ రజాక్, దళిత నాయకుడు చెర్ల సాయిలు పాల్గొనడం జరిగింది.

లక్ష్మణ్ రావు ఠాగూర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ

నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
నాగిరెడ్డిపేట్ హెడ్క్వార్టర్లలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి పేట్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ ప్రధాన కార్యదర్శి కిష్టయ్య మైనార్టీ అధ్యక్షులు హిమాం మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీరాం గౌడ్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జీవరత్నం గులాబ్ హుస్సేన్ ఖలీమ్ బీసీ సెల్ అధ్యక్షులు రాజు మసూద్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానంపై ప్రత్యేక కోర్సు

అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా ప్రత్యేక కోర్సు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 6, 7వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాష కోర్సు అమలుపై కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంపొందించేందుకు అమలు చేస్తున్న ఆంగ్ల భాష కోర్సులో గమనించిన అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, ఆంగ్ల భాషలో మాట్లాడటం రావాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల భాష కోర్సు అమలు చేస్తున్నామని, ముందస్తుగా 16 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసుకుని, అందులో ఉన్న ఇంట్రాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆడియో, వీడియో వినియోగిస్తూ పిల్లల్లో ఆంగ్ల భాష పరిజ్ఞానం పెరిగేలా ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 6వ, 7వ తరగతి విద్యార్థులకు 30 నిమిషాల పాటు ఇంటరాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆంగ్ల భాష కోర్సు బోధన చేస్తున్నామని అన్నారు. పిల్లల పరిజ్ఞానం ప్రకారం బిగినర్, ఇంటర్మీడియట్, ప్రోఫీషియంట్ మూడు క్యాటగిరీలుగా విభజించామని అన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్లం చదవడం, రాయడం, మాట్లాడటం రావాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమ శేఖరశర్మ, ఏఎంఓ రవి, ప్రాజెక్ట్ అధికారి రామకృష్ణ, ఆంగ్ల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడు బర్ధన్

శత జయంతి సభలో పోటు ప్రసాద్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడు అర్దెంద్ భూషన్ బర్ధన్ అని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. తుది శ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం పరితపించిన మహనీయుడు చిరస్మరణీయుడన్నారు. బర్ధన శతజయంతి సందర్భంగా బుధవారం గిరిప్రసాద్భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్రెడ్డి అధ్యక్షతన జరిగిన శతజయంతిసభలో పాటు ప్రసాద్ మాట్లాడుతూ యుక్తవయస్సునుంచి వామపక్షభావజాలాన్ని అలవర్చుకున్న బర్ధన్ ఎ.ఐ.ఎస్.ఎఫ్, జాతీయ అధ్యక్షులుగా, కార్యదర్శిగా పనిచేశారన్నారు. యువజన ఉద్యమాలలోను పనిచేసిన బర్ధన్ నాగపూర్ కేంద్రంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఎ.ఐ.టి.యు.సి. నిర్మాణం కోసం పనిచేశారన్నారు. 1957-62 మధ్యకాలం నాగపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికై ప్రజల పక్షాన తన గొంతుకను వినిపించారని ప్రసాద్ తెలిపారు. నాగపూర్లో బీజేపీ మూకలను ఎదుర్కొని బలమైన ట్రేడయూనియన్లు నిర్మించారని కార్మిక హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన బర్ధన్ ఇప్పటికీ ఆ ప్రాంతంలో నిత్యస్మరణీయుడని ఆయన తెలిపారు. బీహార్ బొగ్గుగనులు పారిశ్రామిక ప్రాంతాలలో ఎ.ఐ.టి.యు.సి. కమ్యూనిస్టుపార్టీని ఒక బలమైన పార్టీ తీర్చిద్దిన బర్ధన్ ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా పనిచేశారని కమ్యూనిస్టుపార్టీకి 2వ తరం సిద్ధాంత కర్తల్లో ఎ.బి. బర్ధన్ ఒకరని ప్రసాద్ తెలిపారు. పలుపోరాటాలకు నాయకత్వం వహించిన ఆయన యు.పి.ఏ ప్రభుత్వ ఏర్పాటులో ప్రజా అనుకూలమైన ఆటవీ హక్కుల చట్టం, సమాచారహక్కుచట్టం, పనికి ఆహారపథకం మొదలైనవి తీసుకరావడంలో కీలక పాత్ర పోషించారని ప్రసాద్ తెలిపారు. నిరంతరం కమ్యూనిస్టు ఉద్యమాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల కోసం కృషి చేయడమే బర్ధనక్కు మనమిచ్చే నివాళి అని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు. కొండపర్తి గోవిందరావు జిల్లా కార్యవర్గసభ్యులు బి.జి.క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, రావిశివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, గాదె లక్షినారాయణ, పగిడిపల్లి ఏసు, యానాలి సాంబశివరెడ్డి, తూము రోషన్ కుమార్, యంగల ఆనందరావు, ఎస్.కె. సైదా, పి.మోహన్ రావు, జ్వాల నర్సింహారావు, మేకల రవికుమార్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

లాభాపేక్ష లేకుండా జనరిక్ మందులు పంపిణీ

ఖమ్మం మెడికల్ హబ్ లో బివికే వివిసి మరో ముందడుగు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25:
నగరంలో సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా, నాణ్యత కలిగిన జనరిక్ మెడిసిన్స్ ను పంపిణీ చేయడానికి మాత్రమే మెడికల్ షాపు ప్రారంభం చేస్తున్నట్ల వి వి సి బి వి కే ట్రస్ట్ ల చైర్మన్ లు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వీరయ్య చౌదరి) మరియు (బోడేపూడి వెంకటేశ్వరరావు కేంద్రం) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వైరా రోడ్ డాక్టర్ సత్యనారాయణ హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతన జనరిక్ మందుల షాపు ను వంకాయలపాటి ద్రౌపది, రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు లు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షణ కోసం, శరీరంపై ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా , లాభాపేక్షణ లేకుండా తక్కువ ధరలకు, నాణ్యత కలిగిన ముందులు ప్రజలకు అందుబాటులో వుండే విధంగా జనరిక్ మందుల షాపు ప్రారంభం చేస్తున్నట్లు పేర్కొన్నారు .గత కొన్ని సంవత్సరాలుగా ఇరువురు ట్రస్ట్ ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశామని, కరోనా సమయంలో పలువురు చనిపోయినప్పుడు వారి కుటుంబ సభ్యులు కూడా అంత్యక్రియలకు వెనకాడితే తమ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయడంలో, ఆపద సమయంలో ప్రజలకు నిజాయితీగా, చిత్తశుద్ధితో సేవా కార్యక్రమాలు పలు నిర్వహించామని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో తాగునీరు సమస్య వచ్చినప్పుడు పెద్ద ఎత్తున వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. పేద ప్రజలు , మిడిల్ క్లాస్ ఏరియాలో అనేక మెడికల్ క్యాంపులు పెట్టి లక్షలు విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. వివిసి త్వరలో ఖమ్మం నగరంలో పేద, మధ్యతరగతి ప్రజలకు పూర్తి స్థాయిలో మరింతగా నిరంతరం వైద్య సేవలు కొనసాగించడం కోసం ఒక కార్యక్రమం తీసుకోబోతున్నట్లు తెలిపారు . రాబోయే కాలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్యం సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు , వై విక్రమ్, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, బాబ్జి, సిపిఎం పార్టీ నాయకులు నాయకులు వై శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్, సుబ్బారావు, మాదినేని రమేష్, జబ్బర్, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, శివనారాయణ, బండారు యాకయ్య, మీరా సాహిబ్, ప్రకాష్, రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ మండల విద్యాశాఖ అధికారిగా రమణయ్య నియామకం

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 25.
ముదిగొండ మండల విద్యాశాఖ అధికారిగా డి రమణయ్య బాధ్యతలు స్వీకరించారు. రమణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పమ్మిలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు. మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్యకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నీలగిరి వార్త సెప్టెంబర్ 25.
త్వరగా జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ గురించి ఆల్ పార్టీ మీటింగ్ ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఆర్.డి.ఓ కార్యాలయంలో ఆర్.డి.ఓ మన్నే ప్రభాకర్ అధ్యక్షన వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువత తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మరియు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ఉందా లేదా తప్పకుండా చెక్ చేసుకోవాలని ఎలక్షన్ సమయంలో నా ఓటు గల్లంతయింది అని చెప్పకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటర్ లిస్టులో తమ తమ పేరులు ఉన్నాయా లేవా మండల ఆఫీసులో గాని గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని చూసుకోవాలని ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే అన్లైన్ కేంద్రంలో గాని తహసిల్దార్ కార్యాలయంలో గాని ఫామ్ నింపి ఇస్తే చేస్తారని తెలపడం జరిగింది ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ. ఎల్లారెడ్డి పట్టణ కమిటీ. అధ్యక్షులు.మర్లు సాయిబాబు. కంతి పద్మారావు మాదిగ కామారెడ్డి జిల్లా ఎంఎస్పి పార్టీ ఇంచార్జ్, ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ రజాక్, దళిత నాయకుడు చెర్ల సాయిలు వివిధ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది.

రాష్ట్రస్థాయి 6ఏ దేవాలయ ఉద్యోగుల జేఏసీ సర్వసభ్య సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణంలో రాష్ట్రస్థాయి 6ఏ దేవాలయ ఉద్యోగుల జేఏసీ సర్వసభ్య సమావేశం రాష్ట్రంలోని వేములవాడ యాదగిరిగుట్ట భద్రాచలం బాసర కొమరవెల్లి కొండగట్టు ఆలయాలకు చెందిన 200 మంది ఉద్యోగులు హాజరైన రాష్ట్ర టిఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ రమేష్ బాబు రాష్ట్ర టిఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వేములవాడ యాదాద్రి భద్రాచలం లాగే కొమురవెల్లి కొండగట్టు బాసర ఆలయ ఉద్యోగులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలి 261 జీవో సవరించి ఉద్యోగులందరికీ న్యాయం చేయాలి క్యాడర్ స్ట్రెంత్ లేకపోవడంతో దేవాలయ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రస్తుతం దేవాలయాల ఉద్యోగులు పని గంటతో నిమిత్తం లేకుండా విధులు నిర్వహిస్తున్నారని క్యాడర్ స్టెంత్ పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేసి కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి 317 జీవో తీసుకొచ్చి జోనల్ వ్యవస్థ లో బదిలీలు చేసి ఇబ్బందులకు గురి చేశారని స్పోస్ లో కూడా హిస్టారితిన బదిలీలు చేశారు వ్యవసాయ శాఖలో ఏఈఓ లకు పని భారం అధికంగా ఉంది హాస్టల్ వెల్ఫేర్ పంచాయతీ కార్యదర్శి కార్యదర్శుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా పారిశుద్ధ్యం పై కార్యదర్శులను కలెక్టర్లు చేయడం సరైనది కాదు ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తాం అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ఉద్యోగులు వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే ఏకైక లక్ష్యం

యూనియన్ నేతల ఏకగ్రీవ తీర్మానం
హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షునిగా కనకం సైదులు
హౌసింగ్ సొసైటీలో కీలక పరిణామాలు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 25 :
ఖమ్మం హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్న ఏకైక లక్ష్యంతో మూడు జర్నలిస్టుల యూనియన్ల పెద్దలు ఏకతాటిపై వచ్చి ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టి హౌసింగ్ కమిటీ ప్రక్షాళన తధానంతరం నూతన కార్యవర్గ ఎంపికకు శ్రీకారం చుట్టాలని సూచించారు. హౌసింగ్ కమిటీ అత్యవసర సమావేశంలో నూతన అధ్యక్షులుగా కనకం సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలోని మంచి కంటి భవనంలో బుధవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు మనం వెంకటేశ్వర్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు నేతృత్వంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. హౌసింగ్ కమిటీ పాలకవర్గ సభ్యులు, పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు జర్నలిస్టులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ఖమ్మం హౌసింగ్ కమిటీ ప్రక్షాళన చేసి తధానంతరం నూతన కమిటీని ఎన్నుకోవాలన్నా తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు లు దానిని బలపరుస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 320 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే తమ ఏకైక లక్ష్యమని ఇందులో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. పదవులు ముఖ్యం కాదని, ఇళ్ల స్థలాలు సాధించడమే ప్రధమ కర్తవ్యమని అందుకు ప్రతి జర్నలిస్టు తమ వంతు సహాయ సహకారాలు అందించి సంయమానంతో ఉండాలని కోరారు.

హౌసింగ్ కమిటీ అధ్యక్షునిగా కనకం సైదులు

హౌసింగ్ కమిటీ పాలకవర్గ సమావేశం అత్యవసరంగా బుధవారం సమావేశమయ్యారు. హౌసింగ్ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్లు పాల్గొని ఏకగ్రీవంగా హౌసింగ్ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. టెన్ టీవీ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి కనకం సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనకం సైదులు అధ్యక్షతన తధానంతరం జరిగే సమావేశంలో ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తోపాటు నూతనంగా కమిటీకి మరి కొంతమంది సభ్యులను ఎన్నుకోనున్నారు. మొత్తం మీద జర్నలిస్ట్ యూనియన్ పెద్దలు, హౌసింగ్ కమిటీ ఇరువురు కూడా ఏకతాటిపై వచ్చి ఇళ్లస్థలాల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జర్నలిస్ట్ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని తెప్పించాయి. రెండు రోజుల్లో పూర్తిస్థాయి నూతన కమిటీ ఎన్నిక అనంతరం మంత్రులను కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపన్నున్నారు. ఈ కార్యక్రమంలో మూడు యూనియన్ల ప్రధాన కార్యదర్శులు చిర్రా రవి, ఏనుగు వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కోశాధికారి సాంబశివరావు, డైరెక్టర్లు ఖదీర్ ,వాసు, మైసా పాపారావు, అప్పారావు, మాటేటి వేణు, సివిఆర్ శ్రీను, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టు నేతలు ప్రశాంత్ రెడ్డి, సాగర్, చక్రవర్తి, మహేందర్, శ్రీధర్, మోహినిద్దీన్, నాగరాజు, కొరకొప్పుల రాంబాబు ,ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీ గోపి, మహిళా ప్రతినిధి ఈశ్వరి, చెరుకుపల్లి శ్రీనివాస్, కె.వి, పురుషోత్తం, మేడి రమేష్, జానీ పాషా, అమరవరపు కోటేశ్వరరావు, కిరణ్, సత్యనారాయణ, వెంకటకృష్ణ, రాము, వెంకట్, పులి శ్రీను, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఉత్కంఠం శ్రీను, గుండ్ల రాంబాబు, మోహన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.